

అన్నకు వందనం

చిత్తూరు ఎన్టీఆర్ సర్కిల్లో రామారావుకు టీడీపీ నేతల నివాళులు-పేదలకు అన్నదానం

ఆంధ్రుల అభిమాన నటుడు, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ వర్ధంతిని జిల్లావ్యాప్తంగా టీడీపీ శ్రేణులతో పాటు ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూరా ఎన్టీఆర్ విగ్రహాలకు, ఫొటోలకు పుష్పమాలలు వేసి నివాళులర్పించడంతో పాటు పేదలకు అన్నదానాలు,వస్త్రదానాలు చేపట్టారు.





అన్‌స్టాపబుల్ ప్రోగ్రాంలో బంగారుపాళ్యంవాసి

● సాయమందించిన రామ్‌చరణ్‌కు కృతజ్ఞతలు



భార్య, కుమారుడితో మల్లేశ్వరరావు



అన్‌స్టాపబుల్ ప్రోగ్రాంలో బాలకృష్ణ, రామ్‌చరణ్‌తో మల్లేశ్వరరావు

బంగారుపాళ్యం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : సినీ హీరో రామ్ చరణ్ ఓ అభిమాని పడుతున్న కష్టాలకు చలించి సాయమందించారు. బంగారుపాళ్యానికి చెందిన ఎంపీడీ మల్లేశ్వరరావు (స్క్రీన్ నేమ్ శంకర మహంతి) పలు సినిమాలు,సీరియల్స్‌లో నటించారు.భీమిలీ కబడ్డీ జట్టు, దసరా,గామి,నారప్ప,పురుషోత్తముడు తదితర 53 చిత్రాల్లో నటించారు.చిరంజీవి అభిమాని అయిన మల్లేశ్వరరావు ఆయన స్థాపించిన బ్లడ్ బ్యాంక్‌లో మూడు నెలలకోసారి రక్తదానం చేసేవారు.దీంతో బ్లడ్ బ్యాంకు వ్యవహారాలను చూసే చిరంజీవి అభిమాన సంఘాల అధ్యక్షుడు స్వామినాయుడితో పరిచయం పెరిగింది. మల్లేశ్వరరావు సతీమణి వెంకటదుర్గ(58) తన భర్తను చూసేందుకు కుటుంబ సమేతంగా 2023 జూలైలో హైదరాబాద్ వెళ్ళారు.అక్కడ ఆమె తీవ్ర అస్వస్థతకు గురికావడంతో మల్లేశ్వరరావు అపోలో ఆస్పత్రిలో వైద్యం కోసం చేర్చారు. ఈ విషయం స్వామినాయుడికి తెలియడంతో హీరో రామ్‌చరణ్, ఆయన భార్య ఉపాసనకు చెప్పారు. దీంతో చలించిన ఉపాసన వెంటనే అపోలో సిబ్బందికి సమాచారం ఇచ్చి వెంకటదుర్గకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.17 రోజులు ఐసీయూలో వున్న వెంకటదుర్గకు ప్రత్యేక డాక్టర్‌ను నియమించి మెరుగైన సేవలు అందించడంతో ఆమె కోలుకున్నారు. దీనికి కృతజ్ఞతలు తెలిపేందుకు మల్లేశ్వరావు అవకాశం కోసం ఎదురు చూశారు. సినీనటుడు నందమూరి బాలకృష్ణ హోస్ట్‌గా నిర్వహిస్తున్న అన్‌స్టాపబుల్ ప్రోగ్రాంలో ముఖ్యఅతిథిగా హీరో రామ్‌చరణ్ వస్తున్న విషయం తెలుసుకుని ఆహా ఓటీటీ ప్లాట్‌ఫాం నిర్వాహకులను మల్లేశ్వరరావు సంప్రదించారు. వారు అవకాశం కల్పించడంతో తన అభిమాన హీరో చిరంజీవి కుమారుడు రామ్‌చరణ్‌ను చూసి మల్లేశ్వరావు భావోద్వేగానికి గురయ్యారు.ఆయనతో పాటు ఉపాసనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆహా నిర్వాహకులు ఇతర ఖర్చులకు రూ.లక్ష రూపాయల చెక్కును మల్లేశ్వరరావుకు అందజేశారు.

రీసర్వే రీస్టార్ట్

● పైలట్ ప్రాజెక్టుగా రేపట్నుంచి 31 గ్రామాల్లో..
● 91 ప్రత్యేక బృందాల నియామకం
● వైసీపీ హయాంలో లాగా తప్పులు జరక్కుండా పకడ్బందీ ఏర్పాట్లు



చిత్తూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వైసీపీ హయాంలో ఇష్టానుసారంగా రీసర్వే చేసి రైతుల్ని ఇబ్బందుల్ని పెట్టగా.. కూటమి ప్రభుత్వం గ్రామ సభల్ని నిర్వహించి వాటిని సరిచేస్తోంది. దీంతో పాటు రీసర్వే కార్యక్రమాన్ని సోమవారం నుంచి రీస్టార్ట్ చేయనుంది. వైసీపీ హయాంలో లాగా పొరబాట్లు జరక్కుండా జాగ్రత్తగా రీసర్వే చేసేందుకు అధికారులు పక్కా ప్రణాళికను సిద్ధం చేశారు. తొలి ప్రయత్నంగా మండలానికో గ్రామాన్ని ఎంపిక చేసి ప్రయోగాత్మక రీసర్వే చేయాలని సంకల్పించారు. ఈ క్రమంలో జిల్లాలోని 31 గ్రామాల్లో సోమవారం నుంచి రీసర్వే ప్రారంభం కానుంది. ఏ చిన్న తప్పు దొర్లకుండా ముందస్తుగా డిసెంబరు 25 నుంచి ఆయా గ్రామాల్లో ప్రత్యేక సభల్ని నిర్వహించారు.రీసర్వేని పకడ్బందీగా నిర్వహించడానికి జిల్లాలో 91 ప్రత్యేక బృందాలను నియమించారు. మొత్తం 30,790.15 ఎకరాల్లో రీసర్వే చేయనుండగా.. 200 నుంచి 250 ఎకరాలను ఓ బ్లాక్‌గా విభజించారు. ఈ బ్లాక్‌కు ఓ బృందం ఉంటుంది. ఆ బృందంలో ఇద్దరు గ్రామ సర్వేయర్లు, ఓ వీఆర్వో, ఓ వీఆర్‌ఏ ఉంటారు.సాంకేతిక సిబ్బంది ఒకరు సాయంగా ఉంటారు. వైసీపీ హయాంలో ఏర్పాటుచేసిన రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ పోస్టునూ కొనసాగిస్తూ ఇటీవల కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈయన మండలంలోని జరిగే రీసర్వేని పర్యవేక్షిస్తారు. పొలాల గట్లు, విస్తీర్ణాన్ని పక్కాగా కొలుస్తారు. ఎక్కడికక్కడ గ్రామ ప్రజలు, భూ యజమానుల సమక్షంలో రీసర్వే చేస్తారు.

హద్దుల్ని తారుమారు చేసిన వైసీపీ సర్కార్ రీసర్వే

వైసీపీ హయాంలో జిల్లాలోని 329 గ్రామాల్లో, 3,02,555 ఎకరాల విస్తీర్ణంలో రీసర్వే చేశారు. ఫలితంగా రికార్డుల్లో విస్తీర్ణం తగ్గింది.హద్దులు మారిపోయాయి, రైతుల మధ్య విబేధాలకు కారణమైంది. వివాదాలను పరిష్కరించకపోగా.. మరింత పెరగడంతో న్యాయం చేయాలంటూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ రైతులు తిరిగేలా చేశారు. అలాగే జగన్ ఫొటోలతో రీసర్వే పూర్తయిన పొలాల్లో 3,33,066 సర్వే రాళ్లను నాటారు. 90,287 మంది రైతులకు రాజముద్రకు బదులుగా జగన్ ఫొటోలతో పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు.

● గ్రామ సభలతో పరిష్కరిస్తున్న కూటమి ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రీసర్వే తప్పుల దిద్దుబాటుకు ముందడుగు వేసింది. ఇందులో భాగంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో గతేడాది అక్టోబరు 22 నుంచి నవంబరు 15 వరకు గ్రామ సభల్ని నిర్వహించింది. రైతుల నుంచి 15,605 ఫిర్యాదులు అందాయి. వాటిని రెవెన్యూ అధికారులు పరిష్కరిస్తున్నారు. అలాగే సర్వేరాళ్లపై జగన్ ఫొటోలను రూ.4.64 కోట్ల ఖర్చుతో తొలగిస్తోంది. దీంతో పాటు అప్పట్లో జగన్ ఫొటోలతో పంపిణీ చేసిన పాసుపుస్తకాలను వెనక్కి తీసుకుని రూ.1.80 కోట్లతో రాజముద్ర కలిగిన కొత్త పుస్తకాలను సిద్ధం చేస్తోంది.

రీసర్వే చేయనున్న గ్రామాలు ఇవే

చిత్తూరు మండలంలో పాలూరు , ఐరాలలో పుల్లూరు, జీడీనెల్లూరులో గరిగలపల్లె, పెనుమూరులో నంజరపల్లె, గుడిపాలలో శ్రీరంగంపల్లె, పులిచెర్లలో వల్లివేటివారిపల్లె, పూతలపట్టులో వడ్డేపల్లె, రొంపిచెర్లలో బండకిందపల్లె, ఎస్‌ఆర్‌పురంలో 50.కన్నికాపురం, తవణంపల్లెలో చెర్లోపల్లె, వెదురుకుప్పంలో గారంపల్లె, యాదమరిలో సిద్దారెడ్డిపల్లె, బైరెడ్డిపల్లెలో మూలతిమ్మపల్లె, బంగారుపాళ్యంలో మహాసముద్రం, చౌడేపల్లెలో లద్దిగం, గంగవరంలో కలగటూరు, పలమనేరులో రంగినాయనిపల్లె, పెద్దపంజాణిలో చలమంగళం, పుంగనూరులో ఏటవాకిలి, సదుంలో పాలమంద, సోమలలో మిట్టపల్లె, వి.కోటలో టీపీజీపల్లె, కార్వేటినగరంలో కత్తెరపల్లె, నగరిలో సరస్వతి విలాసపురం, నింద్రలో నెట్టేరి, పాలసముద్రంలో కేజేపురం, విజయపురంలో ఆలకుప్పం, కుప్పంలో వెంకటేశపురం, గుడుపల్లెలో వెంగేపల్లె, రామకుప్పంలో గిడ్డపల్లె, శాంతిపురంలో బీఎం గొల్లపల్లె గ్రామాల్లో రీసర్వే చేయనున్నారు.



బోదగుట్టపల్లె పంచాయతీలో తనిఖీ చేస్తున్న నెల్లూరు వైద్య సిబ్బంది

రేపటినుంచి సదరం క్యాంపులు

చిత్తూరు సెంట్రల్/యాదమరి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో సోమవారం నుంచి సదరం క్యాంపులు నిర్వహించనున్నారు. దివ్యాంగుల కేటగిరీలో పింఛన్ పొందుతున్న వారిలో చాలా మంది అనర్హులు ఉన్నారనే దానిపై కలెక్టరేట్, డీఆర్‌డీఏ కార్యాలయాలకు ఫిర్యాదులు వచ్చాయి. ఈ క్రమంలో సోమవారం నుంచి ఏప్రిల్ ఒకటో తేదీ వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక సదరం క్యాంపులు నిర్వహించనున్నారు. జిల్లావ్యాప్తంగా అంధులు 3025మంది, చెవిటి 5245మంది కలిపి మొత్తం 8,270 మంది జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ లబ్ధిదారులుగా ఉన్నారు. బెడ్‌రిడన్ కేటగిరీలో 1936 మంది ఉన్నారు. వీరందరికీ కుప్పం, నగరి, పలమనేరు, పుంగనూరు ఏరియా ఆస్పత్రులతోపాటు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో రోజువారీ కేటాయించిన స్లాట్ ఆధారంగా వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు.

యాదమరిలో 25 మంది అనర్హులు!

యాదమరి మండలంలో నెల్లూరు జిల్లాకు చెందిన వైద్యుల బృందం బెడ్‌రిడన్ (మంచానపడినవారు) కేటగిరీ కింద రూ.15వేల పింఛను తీసుకుంటున్నవారికి వైద్య పరీక్షలు చేశారు. ఇక్కడ మొత్తం 105 మంది ఉండగా, శనివారం కొటాల, బోదగుట్టపల్లె, కీనాటంపల్లె, దాసరపల్లె, 12 కమ్మపల్లె, 184 గొల్లపల్లె సచివాలయాల పరిధిలో 51 మందికి వైద్య పరీక్షలు చేశారు. 25 మంది అనర్హులుగా తేలినట్లు సమాచారం.

చిత్తూరును శుభ్రంగా ఉంచుకుందాం

● 'స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్'లో ఎమ్మెల్యే జగన్మోహన్ పిలుపు



చెత్త తొలగిస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్, మేయర్ అముద, ఇతర ప్రజా ప్రతినిధులు

చిత్తూరు అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నగరాన్ని శుభ్రంగా ఉంచుకుందామని ఎమ్మెల్యే జగన్మోహన్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం నగరపాలక సంస్థ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మేయర్ అముద, డిప్యూటీ మేయర్లు చంద్రశేఖర్, రాజేష్‌కుమార్‌రెడ్డి, చుడా చైర్‌పర్సన్ కఠారి హేమలత, కమిషనర్ నరసింహప్రసాద్, ఇతర అధికారులతో కలిసి ఎమ్మెల్యే స్వచ్ఛత ప్రతిజ్ఞ చేశారు. ఆయన మాట్లాడుతూ.. నగరంలో పారిశుధ్య కార్యక్రమాలు బాగున్నాయని, మరింత సమన్వయంతో పనిచేయాలని చెప్పారు. విధి నిర్వహణలో ఉత్తమంగా పనిచేసిన కార్మికులను సన్మానించారు. పుష్‌కార్టులను పంపిణీ చేశారు. సహాయ కమిషనర్ ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, సీఆర్ రాజన్, ఎంహెచ్‌వో డాక్టర్ లోకేష్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, ఏసీపీ నాగేంద్ర, మాజీ కార్పొరేటర్లు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొని నగరంలోని 50 డివిజన్లలో పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించారు. ● నగరపాలక కార్యాలయంలో విధులు నిర్వహిస్తూ మరణించిన ఇంజనీరింగ్, పబ్లిక్, హెల్త్ కార్మికులకు సంబంధించి ఎక్స్‌గ్రేషియా చెక్‌లను వారి కుటుంబీకులకు నాయకులు, అధికారులు కలిసి పంపిణీ చేశారు.

పాఠశాల ఆవరణలో ఆత్మహత్య

● రుణబాధలు భరించలేక తనువు చాలించిన టీచర్



భార్య, కుమార్తెలతో శ్రీనివాసశర్మ(ఫైల్ ఫొటో)

పలమనేరు,జనవరి18(ఆంధ్రజ్యోతి) : పలమనేరు నార్తు పాఠశాల ఆవరణలో ఉపాధ్యాయుడు శ్రీనివాసశర్మ (54) ఆత్మహత్య చేసుకున్నారు.ఇటీవల అప్పుల బాధతో సతమతమవుతున్న ఆయన శనివారం ఉదయం పాఠశాలలో పనివుందని లోపలకు వెళ్లి వంటగది సమీపంలోని రేకుల షెడ్డుకింద ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు.ఈ విషయాన్ని గుర్తించిన పాఠశాలలో పనిచేసే ఓ మహిళ ఇతర ఉపాధ్యాయులకు సమాచారం అందించింది. వారు శ్రీనివాసశర్మ కుటుంబసభ్యులకు ఈ విషయాన్ని తెలిపారు.సీఐ నరసింహరాజు, ఎస్‌ఐ స్వర్ణతేజ సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. అనంతరం శ్రీనివాసశర్మ భార్య శ్రీవాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఆత్మహత్యకు కారణాలు దర్యాప్తులో తేలనున్నట్లు సీఐ తెలిపారు.



పట్టపగలు పొలంలో హత్య

● పంటపైకి పశువులను తోలడంపై ప్రశ్నించడంతో మొదలైన గొడవ ● చివరకు రైతు ప్రాణాలు హరించిన వైనం





ఘటనా స్థలంలో వివరాలు సేకరిస్తున్న సీఐ కృష్ణమోహన్, ఎస్‌ఐ వెంకటేశ్వర్లు - మృతుడు ప్రభాకర్ (ఫైల్ ఫొటో)

కల్లూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) :మేతకోసం ఆవులను తోలుకొని పొలం వద్దకు వెళ్లిన రైతు దారుణహత్యకు గురైన సంఘటన పులిచెర్ల మండలంలో శనివారం చోటు చేసుకుంది. హతుడి భార్య భూలక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వివరాలు... బోడిరెడ్డిగారిపల్లి పంచాయతీ ఆవులపెద్దిరెడ్డిగారిపల్లెకు చెందిన డి. ప్రభాకర్ (55)కు భార్య భూలక్ష్మి, కుమారుడు పోతురాజు, కుమార్తెలు యామిని, మీనా ఉండగా ముగ్గురికీ పెళ్లిళ్లయ్యాయి. గ్రామానికి సమీపంలో వున్న పొలంలో ఇటీవల వేరుశనగ పంట వేశారు. ఈనెల 13వ తేదీన మధ్యాహ్నం ఆ పొలంలో వెంకటదాసరపల్లి పంచాయతీ అరికెలవారిపల్లెకు చెందిన సుబ్బయ్య ఆవులను మేపుతుండగా భూలక్ష్మి గమనించి పంట పాడైపోతుందంటూ సుబ్బయ్యను మందలించింది. దీంతో సుబ్బయ్య ఆమెను దూషించడంతో భూలక్ష్మి భర్తకు ఫోన్‌లో ఆ విషయాన్ని తెలియజేసింది.దీంతో ప్రభాకర్ తన కుమారుడు పోతురాజును వెంటబెట్టుకుని అదే రోజు సాయంత్రం పొలం వద్దకు వచ్చాడు. సుబ్బయ్య వద్దకు వెళ్లి తన భార్యను ఎందుకు దూషించావని ప్రభాకర్ అడగ్గా ఆయన్ను కూడా సుబ్బయ్య దూషించడంతో ఘర్షణ పడ్డారు. అప్పట్నుంచీ సుబ్బయ్య తరచూ ప్రభాకర్‌ను చంపుతానని బెదిరించేవాడు. ఈ నేపథ్యంలో శనివారం ఉదయం ప్రభాకర్ ఆవులను తోలుకొని పొలం వద్దకు వెళ్లగా కొంత దూరంలో వరినాటే పనికి భూలక్ష్మి వెళ్లింది. సుమారు 11 గంటల సమయంలో భూలక్ష్మి వద్దకు వియ్యంకుడు మోహనయ్య పరుగెత్తుకుంటూ వచ్చి అరికెలవారిపల్లెకు చెందిన సుబ్బయ్య, భాస్కర్, శివశంకర్ కలిసి ప్రభాకర్‌ను కత్తితో నరికి చంపేశారని తెలిపాడు.భర్త వద్దకు వెళుతుండగా కొంత దూరంలో సుబ్బయ్య, భాస్కర్, శివశంకర్ పారిపోతుండడం భూలక్ష్మి గమనించింది. ప్రభాకర్ రెండు కాళ్లను నరికేయడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే చనిపోయాడు.తన భర్తను హత్య చేసిన ముగ్గురిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని భూలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్‌ఐ వెంకటేశ్వర్లు తెలిపారు.కాగా ప్రభాకర్‌ను హత్య చేసిన ఘటనలో పెనుగులాట సందర్భంగా గాయపడిన శివశంకర్ తిరుపతి రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.



రుయాస్పత్రిలో చికిత్స పొందుతున్న శివశంకర్



మహాకుంభమేళాలో వైభవంగా శ్రీనివాసకల్యాణం

మహాకుంభమేళా సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో ఏర్పాటు చేసిన శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణంలో శనివారం ఉదయం శ్రీనివాసకల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించారు. తిరుమల శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం ఈకార్యక్రమాలు నిర్వహించింది.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

తిరుమలలో దువ్వాడ, మాధురి



ఏక్తా కపూర్ - దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి

బ్రహ్మోత్సవాల సమయంలో తిరుమలలో వీడియో షూట్‌లో వివాదాస్పదం అయిన దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి శనివారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. దీనిపై అప్పట్లో టీటీడీ కేసు కూడా పెట్టిన విషయం తెలిసిందే. ఈసారి ఎటువంటి వీడియో హంగామా లేకుండానే వారు శ్రీవారి దర్శనం చేసుకున్నారు. అలాగే శనివారం రాజస్థాన్ గవర్నర్ హరిభౌ కిషన్‌రావు బగాడే, తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, ప్రముఖ సినీ నిర్మాత ఏక్తా కపూర్, టీటీడీ మాజీ జేఈవో శ్రీనివాసరాజు కూడా స్వామి దర్శనం చేసుకున్నారు.

- తిరుమల, ఆంధ్రజ్యోతి

హుండీ ఆదాయం రూ.3.15 కోట్లు



తిరుమల వేంకటేశ్వరస్వామికి గురువారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ శుక్రవారం లెక్కించగా రూ.3.15 కోట్లు ఆదాయం లభించింది.

శుక్రవారం శ్రీవారిని దర్శించుకున్న భక్తులు: 61,142

తలనీలాలు సమర్పించినవారు: 19,736





పక్షులు.. పడవలు.. పర్యాటకులు..

అంబరాన్నంటిన పక్షుల పండుగ

ఏటా విహంగ ప్రేమికుల మనసు దోచుకుంటున్న ఫ్లెమింగో ఫెస్టివల్ సుమారు పాతికేళ్ల క్రితమే శ్రీకారం చుట్టుకొంది. దేశంలో మరెక్కడా లేనివిధంగా నిర్వహిస్తున్న ఈ ఉత్సవానికి బీజం పడిన నాటి విశేషాలను ఒకసారి మననం చేసుకుందాం.

- దొరవారిసత్రం, ఆంధ్రజ్యోతి

హుషారుగా.. పడవ షికారు

పెళ్లకూరు/తడ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తడ మండలం భీములవారిపాళెం వద్ద పడవ షికారుకు సందర్శకులు ఉత్సాహం చూపారు. పెద్ద సంఖ్యలో పులికాట్ సరస్సులో విహరించారు. పడవషికారులో లైఫ్ జాకెట్లతోపాటు 10 మందికి మించి వెళ్లనీవ్వకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. పులికాట్ సరస్సు ఒడ్డున కొందరు నీళ్లల్లో ఆడుతూ సందడి చేశారు. అక్కడి వేదిక వద్ద స్థానిక కళాకారులు నృత్య ప్రదర్శన పాటలతో అలరించారు. అక్కడే విధుల్లో ఉన్న పెళ్లకూరు ఎంపీడీవో ప్రమీలారాణి బుల్లెట్ బైక్ పాటకు డ్యాన్స్ వేసి ఉత్సాహపరిచారు.

మొదటిసారి పడవ ప్రయాణం



మొదటిసారి పడవ షికారుకు వచ్చా. నీళ్లల్లో పడవ వెళ్తుంటే ఆనందంతో కేరింతలు కొట్టాలనిపించింది.

- విరోనిక, 6వ తరగతి, నాయుడుపేట

అహా.. వలస పక్షుల విన్యాసాలు

పులికాట్ సరస్సులో ఫ్లెమింగోలను చూడాలని వచ్చాం. వీటి విన్యాసాలను చూస్తుంటే అబ్బురపరుస్తున్నాయి. పిల్లలు వాటిని చూస్తూ ఎంజాయ్ చేస్తున్నారు.

- పూజిత, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, బుచ్చినాయుడుకండ్రిగ





ఫ్లెమింగో ఫెస్టివల్ వేదికపై పర్యాటక బ్రోచర్‌ను విడుదల చేస్తున్న మంత్రి కందుల దుర్గేష్, ఎమ్మెల్యే విజయశ్రీ తదితరులు

విహంగ వేడుక.. ఇంతింతై..

2000లో నెల్లూరు జిల్లా కలెక్టర్‌గా ప్రవీణ్‌కుమార్ పనిచేశారు. ఈ సయంలో దొరవారిసత్రం మండలం కలగుంట రైల్వే వంతెన ప్రాంతంలో వేల సంఖ్యలో చక్కర్లు కొడుతున్న పక్షుల సమూహాలు ఆయనను ఆకర్షించాయి. అవి నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రం విడిదిలోని విదేశీ విహంగాలని తెలుసుకున్నారు. వీటిపై ప్రత్యేక ఫోకస్ పెట్టారు. నాటి శాసన సభ్యుడు పరసా వెంకటరత్నయ్య, టీడీపీ నేత వేనాటి రామచంద్రారెడ్డిలతో తన ఆలోచనలను పంచుకున్నారు. పక్షులతో విడదీయరాని బంధమున్న ఈ ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు వచ్చేలా పండగ నిర్వహించాలని సంకల్పించారు. ఫలితంగా నేలపట్టులో 2000 జనవరిలో పక్షుల పండుగ ప్రారంభమైంది. 2001లో సూళ్లూరుపేట వేదికగా నేలపట్టు, పులికాట్ సరస్సుల్లో ఫ్లెమింగో పేరిట జిల్లా స్థాయిలో పండుగ నిర్వహించారు. 2002లో అదే ఉత్సాహం కొనసాగించారు. వేడుక పుణ్యమాని నేలపట్టు ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు శ్రీకారం చుట్టుకున్నాయి. 2003 ఫెస్టివల్ సమయానికి నేలపట్టులో రోడ్లు, టూరిజం భవనాలు, దొరవారిసత్రంలో టూరిజం హోటల్, తడలో టూరిజం హోటల్‌ను నెలకొల్పారు.

నేలపట్టు కిట.. కిట!

దొరవారిసత్రం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫ్లెమింగో ఫెస్టివల్ మొదటి రోజైన శనివారం నేలపట్టు పక్షుల కేంద్రానికి సందర్శకులు క్యూకట్టారు.





ఉమ్మడి నెల్లూరు జిల్లాతో పాటు, చిత్తూరు, తమిళనాడు, ప్రకాశం జిల్లాల నుంచీ భారీగా తరలి వచ్చారు. కుటుంబ సమేతంగా.. చంటి బిడ్డలతో, దివ్యాంగులు, వృద్ధులు సైతం పక్షుల వీక్షణకు విచ్చేశారు. మంచి నీటి చెరువుల్లో విడిదిలో ఉన్న విహంగాలను వీక్షించారు. ఓ వైపు పక్షుల కేంద్రంలో పక్షులు తమ సంతతిని వృద్ధి చేసుకొనే పనిలో ఇప్పటికే పిల్లలను పొదిగాయి. వాటి చప్పుళ్లతో పాటు సందర్శకుల రాకతో నేలపట్టు సందడిగా మారింది. చెరువు కట్టలపై జనం కిక్కిరిశారు. వీరిని అదుపు చేయడం వలంటీర్లకు పెద్ద పనిగా మారింది. ఇక, బైనాక్యూలర్లు సరిపడా లేకపోవడంపై సందర్శకులు అసంతృప్తి చెందారు. ఎక్కువ మంది సందర్శకులు తమతో తెచ్చుకొన్న కెమెరాలతో పాటు సెల్‌ఫోన్లలో పక్షుల ఫొటోలు తీస్తూ కనిపించారు. తామూ ఫొటోలు తీసుకుంటూ సందడి చేశారు. ఇక, ఈసీ కేంద్రంలో పక్షుల చిత్రాలు, శాండ్ ఆర్ట్, ఫిల్మ్ షో, పెలికాన్ అతిథి గృహాల వద్ద స్థానిక విద్యార్థులచే నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి. మరోవైపు ఆకతాయిలు, చిల్లర దొంగల ఆటకట్టించేందుకు పోలీసులు పక్షుల కేంద్రంలోని పలు చోట్ల సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు.

ఉరితాడులా వన్యప్రాణి చట్టాలు

ఫ్లెమింగో సభలో మాజీ ఎమ్మెల్సీ వాకాటి

సూళ్లూరుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పులికాట్ సరస్సు పై ఈ ప్రాంతంలో దాదాపు 10 వేల మందికి పైగా మత్స్యకారులు జీవనం సాగిస్తున్నారని, అంతేకాకుండా పులికాట్ సమీపంలో ఇరకం, వేనాడు దీవులు, కొరిడి-పేర్నాడు తీర ప్రాంత గ్రామాలు ఉన్నాయని గ్రామాల్లో అభివృద్ధి చేయాలన్న, రోడ్ల నిర్మాణాలు చేపట్టాలన్న వన్యప్రాణి చట్టాలు ఉరితాడులా మారాయని మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే ఉన్న షార్ కేంద్రానికి మాత్రం చట్టాలు వర్తించవా? సరస్సు పై ఆధారపడి జీవనం సాగించే వారికి మాత్రం చట్టాలు వర్తిస్తాయా? ప్రభుత్వం దీని పై చొరవ తీసుకొని ఈ ప్రాంతాల అభివృద్ధికి అడ్డంకులు తొలిగేలా కొన్ని సడలింపులు తీసుకోవాలన్నారు. మాజీ మంత్రి పరసా మాట్లాడుతూ జాతీయ స్థాయిలో పక్షుల పండుగ నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు.

గత ప్రభుత్వం పక్షుల పండుగ నిలిపివేసింది

● వైసీపీ నేత సంచలన వ్యాఖ్య

సూళ్లూరుపేట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి):గత ప్రభుత్వం 2020 తరువాత పక్షుల పండుగ నిలిపివేసిందని వైసీపీకి చెందిన సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి ఫ్లెమింగో ఫెస్టివల్ ప్రారంభోత్సవ సభలో చేసిన వ్యాఖ్యలు అందరినీ ఆశ్చర్యపరిచాయి. ప్రారంభ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్లుగా ఆర్అండ్‌బీ రోడ్లు దారుణంగా దెబ్బతిని గుంతలమయమైపోయాయని అన్నారు.ప్రస్తుత ప్రభుత్వం ఆ రోడ్లకు మరమ్మతులు చేస్తోందన్నారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్‌కు సన్నిహిత కుటుంబంగా పేరున్న దబ్బల రాజారెడ్డి కుమారుడు వారి గత ప్రభుత్వంలోని లోపాలను ఎత్తిచూపుతూ మాట్లాడడంపై పలువురు చర్చించుకున్నారు.

2016లో స్టేట్ ఫెస్టివల్‌గా..

2004, 2009లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఫ్లెమింగో ఫెస్టివల్‌ను కొనసాగించింది. 2009లో టీడీపీ ఎమ్మెల్యేగా మళ్లీ గెలిచిన పరసా వెంకటరత్నయ్య నాటి ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డితో కలిసి చొరవ తీసుకుని పక్షుల పండుగ కొనసాగేలా చూశారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడంతో చంద్రబాబు 2016లో ఈవేడుకను ఏపీ టూరిజం క్యాలెండర్‌లో చేర్చారు. ప్రభుత్వం అధికారికంగా నిర్వహించేలా చర్యలు తీసుకున్నారు. అయితే విశేష జనాదరణ కలిగిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను గత వైసీపీ ప్రభుత్వం విస్మరించింది. 2019లో అధికారంలోకి వచ్చాక 2020లో మొక్కుబడిగా జరిపింది. తర్వాత నాలుగేళ్లు నిర్వహించలేదు. టీడీపీ అధికారంలోకి రావడంతో పక్షుల పండుగకు ఇప్పుడు మళ్లీ ప్రాణం వచ్చింది.

కోస్టల్ కారిడార్‌లో పర్యాటక అభివృద్ధి చేస్తాం

● నేలపట్టులో రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్

దొరవారిసత్రం, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో 970 కి.మీ మేర ఉన్న కోస్టల్ కారిడార్‌ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. విదేశీ విహంగాలు విడిది చేసే నేలపట్టు పక్షుల రక్షిత కేంద్రాన్ని శనివారం సాయంత్రం ఆయన సందర్శించారు. ఈసీ కేంద్రంలోని పక్షుల జీవన చిత్రాలను తిలకించారు. చెరువు కట్టపై నుంచి బైనాక్యూలర్ ద్వారా పక్షులను వీక్షించారు. నేలపట్టు ప్రకృతి సిద్ధమైన, అరుదైన కేంద్రమని పేర్కొన్నారు. నేలపట్టు ప్రాముఖ్యత, విడిది చేసే పక్షుల జీవన శైలి గురించి డీఎఫ్‌వో హారిక వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. నేలపట్టును టూరిజంపరంగా మరింత అభివృద్ధి చేస్తామన్నారు. వైసీపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేకపోవడంతోనే ఇంతటి జనాదరణ ఉన్న ఫ్లెమింగో ఫెస్టివల్‌ను నిర్వహించలేదని విమర్శించారు. కూటమి అధికారంలోకి రాగానే పక్షుల పండుగ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మంత్రి వెంట గూడూరు సబ్‌కలెక్టర్ రాఘవేంద్రమీనా, ఎఫ్ఆర్‌వో సౌజన్య, తహసీల్దారు శైలా కుమారి తదితరులున్నారు.



నేలపట్టులో బైనాక్యూలర్ ద్వారా పక్షులను వీక్షిస్తున్న రాష్ట్ర మంత్రి కందుల దుర్గేష్

పర్యావరణం.. పరిశ్రమలపై శ్రీసిటీలో సదస్సులు

శ్రీసిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా శనివారం 'పర్యావరణం.. పరిశ్రమలు'పై శ్రీసిటీలో సదస్సు నిర్వహించారు. శ్రీసిటీ బిజినెస్ సెంటర్‌లో జరిగిన కార్పొరేట్ సామాజిక బాధ్యత(సీఎస్ఆర్) సదస్సులో పర్యావరణ నిర్వహణ, సామాజిక స్పృహ అంశాలను చర్చించారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌లో శ్రీసిటీ పాల్గొనడం సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ పట్ల దాని నిబద్ధతకు నిదర్శనమని కలెక్టర్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. జీవ వైవిధ్యాన్ని రక్షించడానికి, ప్రకృతి సమతుల్యతను పెంపొందించడానికి పరిశ్రమలు, స్థానికుల సహకారం అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణతో వ్యాపార లక్ష్యాలను సమతుల్యం చేయడానికి సీఎస్ఆర్ కార్యక్రమాలు చేపట్టాలని అటవీశాఖ కన్జర్వేటర్ సి.సెల్వం కోరారు. పులికాట్ సరస్సు, వలస పక్షుల నివాసాల రక్షణకు కార్పొరేట్ భాగస్వామ్యాలను ప్రోత్సహిస్తూ బీఎన్‌హెచ్‌ఎస్ డైరెక్టర్ కిషోర్ రితే ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. ఇక్కడ హరిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేస్తున్నామని శ్రీసిటీ చైర్మన్ సి.శ్రీనిరాజు తెలిపారు. అభివృద్ధితో పాటు ప్రకృతి పరిరక్షణపైనా ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. పులికాట్ సరస్సును కాపాడుకోవడానికి సమష్టి, నిరంతర కృషి అవసరమని శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి పేర్కొన్నారు. దీనికి ఫ్లెమింగో ఫెస్టివల్ ఎంతో ఉపకరిస్తుందన్నారు. శ్రీసిటీ పరిశ్రమల సీఎస్ఆర్ ప్రయత్నాలను అభినందిస్తూ ఐఎంవోపీ, కెల్లాగ్స్ పార్సన్ ప్యాకేజింగ్స్,ఇసుజు మోటార్స్, టీహెచ్‌కే, కోల్గేట్ పామోలివ్,డైకి అల్యూమినియం, బెర్గెన్‌పైప్స్, డానియేలీ, హామిల్టన్, ఆస్ట్రోటెక్, పియోలెక్స్, ఎస్ఎంసీసీ, వెస్ట్ ఫార్మా పరిశ్రమల అధికారులకు కలెక్టర్ జ్ఞాపికలను అందజేశారు. క్రియా విశ్వ విద్యాలయంలో జీవ వైవిధ్యం, చిత్తడి నేలల సంరక్షణపై రెండు రోజుల సమావేశం కూడా బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ(బీఎన్‌హెచ్‌ఎస్)కి చెందిన డాక్టర్ సత్యసెల్వం అధ్యక్షతన శనివారం ప్రారంభమైంది. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్(ఐఐఎస్ఈఆర్), పక్షి శాస్త్ర నిపుణుల భాగస్వామ్యంతో జరిగిన ఈ సమావేశంలో వృక్ష, జంతు వైవిధ్యం, మత్స్య, పర్యాటక ప్రయోజనాలు, హైడ్రోలాజికల్ డైనమిక్స్, వాతావరణ మార్పు ప్రభావాలు, కాలుష్యం తగ్గించడం తదితర ప్రయత్నాల్లో సమాజ భాగస్వామ్యంపై చర్చించారు.

నేటి కార్యక్రమాలిలా..

తడ, ఆంధ్రజ్యోతి: ఆదివారం జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో సినీ సంగీత దర్శకుడు రఘు కుంచె, గాయని మంగ్లి పాల్గొననుండగా, బిగ్‌బాస్ ఫేమ్ అషురెడ్డి, రవి యాంకర్లుగా వ్యవహరించనున్నారు.



సీఎస్ఆర్ బహుమతి అందజేస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

నేడు ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్సు లాబొరేటరీ ప్రారంభం



తిరుపతి(నేరవిభాగం), జనవరి 18(ఆంధ్రజ్యోతి): తిరుపతిలో రూ.3.6 కోట్లతో నిర్మించిన ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్సు లాబొరేటరీని ఆదివారం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా వర్చువల్‌గా ప్రారంభించనున్నారు. ఈ ఏర్పాట్లపై అదనపు ఎస్పీ వెంకట్రావు, జీడీ ఈశ్వరయ్య, ఎంటీవో రాజశేఖర్, ఫోరెన్సిక్ సిబ్బందితో ఇన్‌చార్జి ఎస్పీ మణికంఠ సమీక్షించారు. ఈ ఫోరెన్సిక్ లేబొరేటరీ జిల్లా భద్రతా రంగానికి, న్యాయ వ్యవస్థకు ఉపయోగపడుతుందని తెలిపారు.

జవహర్ నవోదయ పరీక్షకు 1,519 మంది హాజరు

తిరుపతి(విద్య), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జవహర్ నవోదయ స్కూళ్లలో 6వ తరగతి ప్రవేశ పరీక్ష శనివారం ప్రశాంతంగా జరిగిందని డీఈవో కేవీఎన్ కుమార్ తెలిపారు. తిరుపతి నగరంలోని రెండు కేంద్రాలతో పాటు గూడూరు, కోట, నాయుడుపేట, సూళ్లూరుపేట, వెంకటగిరి, పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి ప్రాంతాల్లో మొత్తం 10 కేంద్రాల్లో పరీక్ష జరిగిందని, 2,313 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారని, 1,519 మంది హాజరుకాగా 794 మంది గైర్హాజరయ్యారని పేర్కొన్నారు.

ఫ్లెమింగో ఫెస్టివల్‌కు అదనపు బస్సులు

తిరుపతి(ఆర్టీసీ), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సూళ్లూరుపేటలో నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్‌లో భాగంగా సందర్శకుల సౌకర్యార్థం ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను ఏర్పాటు చేశారు. సూళ్లూరుపేట కేంద్రంగా నాయుడుపేట వయా నేలపట్టు, భీమునివారిపాలెం, షార్ వయా అత్తికానితిప్పలకు ఒక్కోటి చొప్పున, నెల్లూరుకు 3 బస్సులను ఏర్పాటు చేశారు. ఇక తిరుపతి-సూళ్లూరుపేట మధ్య రెగ్యులర్‌గా తొమ్మిది తిరుగుతుండడంతో అదనపు బస్సులు అవసరపడలేదు. సందర్శకులు సద్వినియోగం చేసుకోవాలని ప్రజారవాణాధికారి జి.నరసింహులు కోరారు.

కానిస్టేబుల్ అభ్యర్థులకు దేహదారుఢ్య పరీక్షలు



ఎంపిక ప్రక్రియను పర్యవేక్షిస్తున్న ఇన్‌చార్జి ఎస్పీ వి.రత్న - పరుగు పోటీలో అభ్యర్థులు

చిత్తూరు అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): స్టైపండరీ కేడెట్ ట్రైనీ పోలీసు కానిస్టేబుల్ ఎంపికలో భాగంగా అభ్యర్థులకు దేహదారుఢ్య, సామర్థ్య పరీక్షలు పోలీసు పరేడ్ మైదానంలో శనివారం నిర్వహించారు. మహిళ, పురుష అభ్యర్థులు మొత్తం 750 మంది హాజరయ్యారు. చివరి రోజు కావడంతో ఏర్పాట్లను ఇన్‌చార్జి ఎస్పీ వి.రత్న పర్యవేక్షించారు.ఆమె మాట్లాడుతూ.. ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా, అభ్యర్థుల ప్రతిభ ఆధారంగానే జరుగుతుందన్నారు. దళారుల మాటలను నమ్మి మోసపోవద్దని సూచించారు. ఉద్యోగం ఇప్పిస్తామని ఎవరైనా అభ్యర్థులను సంప్రదిస్తే.. డయల్ 100 లేదా 94409 00005 నెంబరుకు ఫిర్యాదు చేయాలని కోరారు.

22న ఐటీఐలో క్యాంపస్ రిక్రూట్‌మెంట్

చిత్తూరు అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణా సంస్థ(ఐటీఐ)లో క్యాంపస్ రిక్రూట్‌మెంట్ నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ రవీంద్రారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అమరరాజా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ వారు పాల్గొంటారని తెలిపారు. ఐటీఐ, అప్రెంటీస్‌షిప్ పూర్తిచేసినవారికి నెలకు రూ.21వేల జీతంతోపాటు బస్సు సౌకర్యం, ఉచిత భోజనం, వసతి, పీఎఫ్, గ్రాట్యుటీని వర్తింప చేస్తారన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, రెండో ఫొటోలతో హాజరుకావాలని కోరారు. వివరాలకు 90306 57957 నెంబరును సంప్రదించాలన్నారు.

నవోదయ పరీక్షలకు 194 మంది హాజరు

బంగారుపాళ్యం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నవోదయ విద్యాలయంలో ప్రవేశానికి నిర్వహించిన పరీక్షలకు 194 మంది విద్యార్థులు హాజరయ్యారు. శనివారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన పరీక్షలకు 231 మందికిగాను 194 మంది హాజరవగా, 37 మంది గైర్హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ చెంగల్‌రెడ్డి, ఎంఈవో నాగేశ్వరరావు తెలిపారు. పరీక్ష కేంద్రాలను తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్ తనిఖీ చేశారు.

మహాకుంభమేళాలో వైభవంగా శ్రీనివాసకల్యాణం



తిరుమల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మహాకుంభమేళా సందర్భంగా ప్రయాగ్‌రాజ్‌లో శ్రీవారి నమూనా ఆలయ ప్రాంగణంలో శనివారం శ్రీనివాసకల్యాణం వైభవంగా నిర్వహించారు. ముందుగా ఆలయ ప్రధాన అర్చకులు వేణుగోపాలదీక్షితులు ఆధ్వర్యంలో అర్చక బృందం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవమూర్తులను కల్యాణవేదిక వద్దకు తీసుకువచ్చారు. ఉదయం 11 నుంచి 12 గంటల మధ్య వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, కంకణధారణ, అగ్నిప్రతిష్ఠాపన, యజమాని సంకల్పం, భక్తి సంకల్పం, మహా సంకల్పం, మాంగళ్యపూజ, మంగళ సూత్రధారణ వంటి ఘట్టాలతో శాస్త్రోక్తంగా స్వామి, అమ్మవార్ల కల్యాణాన్ని నిర్వహించారు.

ఆత్మహత్య చేసుకున్న రైతులెందరు?

● మూడేళ్ల వివరాలు సేకరిస్తున్న పోలీసులు

తిరుపతి(నేరవిభాగం), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గత మూడేళ్లలో జిల్లాలో ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. వారంలోపు నివేదిక పంపాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ బ్రాంచ్ అధికారులు ఆ పనిలో తలమునకలై ఉన్నారు. జిల్లాలో 2021-22లో 56 మంది, 2022-23లో 21 మంది, 2023-24లో 18 మంది రైతులు అప్పుల భారంతో ఆత్మహత్య చేసుకున్నారు. అప్పటి వైసీపీ ప్రభుత్వం వారి గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. వారి కుటుంబాలకు ఎంతో కొంత మేలు చేయాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం వివరాలు సేకరిస్తోంది. జిల్లాలో ఎక్కువగా చంద్రగిరి, తిరుపతి రూరల్, సత్యవేడు, నాయుడుపేట, గూడూరు ప్రాంతాల్లో రైతుల ఆత్మహత్యలు ఉన్నట్లు సమాచారం. సర్కిళ్లు, స్టేషన్ల వారీగా సంబంధిత సీఐలు, ఎస్ఐల నుంచి వివరాలు సేకరిస్తున్నారు. ఎక్కడెక్కడ ఎంత మంది ఆత్మహత్య చేసుకున్నారు? వాటికి గల కారణాలేమిటి? ఎంత అప్పు ఉంది? బ్యాంకుల ద్వారా ఎంత రుణం తీసుకున్నారనే వివరాలు సమగ్రంగా క్రోడీకరిస్తున్నారు.

వాట్సాప్ పాలనలో విశ్వసనీయత ఉంటుందా?

తిరుపతి(ఆటోనగర్), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సీఎం చంద్రబాబు వాట్సాప్ ద్వారా 153 పౌరసేవలు పొందేవిధంగా పాలన సాగిస్తామని ప్రకటించారని, ఇది నమ్మశక్యంగా లేదని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కందారపు మురళి విమర్శించారు. జనన, మరణ, కుల, ఆదాయ, స్థానికత, ఇంటి, కొళాయి పన్నులతో పాటు కరెంట్ బిల్లులు, భూ వ్యవహారాలకు సంబంధించి ఈసీ, అడంగల్ ఇలా 153 సేవలను ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లకుండా సెల్‌ఫోన్ ద్వారా చేసుకునే విధంగా మార్పులు చేస్తామని చెప్పడం సాధ్యమయ్యే పనేనా అని ప్రశ్నించారు. విద్యావంతులే దీనిపై అవగాహన తెచ్చుకోవడానికి సమయం పడుతుందని, చదువుకోని వారి పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. వినియోగదారుల డేటా గోప్యత, సైబర్ భద్రత వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వలేదని తెలిపారు. దీనిపై సీఎం పునరాలోచించాలని శనివారం విడుదల చేసిన ప్రకటనలో మురళి కోరారు.

వేమన పద్యాలు దారిచూపే నేస్తాలు



పద్యాల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

గంగవరం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వేమన పద్యాలు దారిచూపే నేస్తాలు లాంటివని ప్రముఖ శతావధాని ఆముదాల మురళి పేర్కొన్నారు. శనివారం స్థానిక కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలో జాతీయ స్థాయి వేమన పద్యాల పోటీలను నిర్వహించారు. ఈ పద్యాల పోటీలలో 100కు పైగా వేమన పద్యాలను అలవోకగా చెప్పిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందించారు. పైనేని చిన్న బుచ్చినాయుడు స్మారక పురస్కారాన్ని కర్నూలుకు చెందిన బాలసాహితీ వేత్త డాక్టర్ హరికిషన్, వి.బసయ్య స్మారక పురస్కారాన్ని ప్రవచనకర్త గుమ్మడి జయరాంరెడ్డిలకు ప్రదానం చేశారు. కార్యక్రమంలో సాంస్కృతిక సమితి అధ్యక్షులు తులసీనాథం నాయుడు, కార్యదర్శి పుష్ప , ధనంజయ, రామకృష్ణప్ప, జొన్నవిత్తుల శ్రీరామచంద్రమూర్తి, శ్రీనివాసులు రెడ్డి, కానాల బాలసుబ్రహ్మణ్యం, సయ్యద్ మొహిద్దీన్, భారతి, జమున, మురళీ పాల్గొన్నారు.

ఏనుగుల దాడిలో కందులవారిపల్లె ఉప సర్పంచి దుర్మరణం

● శేషాపురం సమీపాన రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఘటన

చంద్రగిరి, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పంటలను తొక్కేస్తున్న ఏనుగులను తరిమేందుకు వెళ్లిన యువకులపై అవి తిరగబడ్డాయి. వీటి దాడిలో చంద్రగిరి మండలం కందులవారిపల్లె ఉప సర్పంచి రాకేష్ చౌదరి దుర్మరణం చెందారు. ఈ విషాద ఘటన శనివారం రాత్రి 11.30 గంటల ప్రాంతంలో చోటు చేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. కుప్పం ప్రాంతం నుంచి కొన్ని ఏనుగులు శేషాచల అడవుల్లోకి చేరాయి. శేషాపురం సమీపాన అడవుల్లోకి చేరిన సుమారు 12 ఏనుగులు కళ్యాణి డ్యామ్‌లో నీళ్లు తాగేందుకు తరచూ వస్తుంటాయి. ఈ క్రమంలో పంటలను తొక్కేస్తున్నాయి. వేసిందే కొద్దిపాటి పంటలు కావడంతో... ఏనుగుల బారి నుంచి వాటిని రక్షించుకోవడానికి కొంతమంది యువకులు సిద్ధమయ్యారు. మరోవైపు కొందరు గ్రామస్తులతో కలిసి అటవీశాఖ సిబ్బంది కూడా రాత్రి వేళ ఏనుగులను తరిమే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో శనివారం రాత్రి శేషాపురం, మామిడిమాను కండ్రిగ తదితర ప్రాంతాలకు చెందిన పది మంది వరకు యువకులు ఏనుగులను తరిమేందుకు వెళ్లారు. శేషాపురం సమీప పొలాల్లో వీటిని తరిమారు. ఆ సమయంలో గున్న ఏనుగు ఒకటి వెనుకబడినట్లు యువకుల్లో ఒకరు 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఈ యువకులను గమనించిన ఆ గున్న ఏనుగు అరవడంతో, అడవిలోకి వెళుతున్న ఏనుగుల గుంపు వెనక్కి వచ్చాయి. వీటిని చూసి యువకులు పరుగుతీశారు. చాలామంది చెట్లు ఎక్కేశారు. అయితే, కాలికి బూట్లు వేసుకుని ఉన్న మామిడిమాను కండ్రిగకు చెందిన ఐ టీడీపీ మండల అధ్యక్షుడు, కందులవారిపల్లె ఉప సర్పంచి అయిన రాకేష్ చౌదరి చెట్టు ఎక్కలేకపోయారు. అదే సమయంలో అక్కడికి చేరుకున్న ఏనుగులు అతడిపై దాడి చేసి తొక్కేయడంతో అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనకు సమీపంలోనే అటవీశాఖ సిబ్బంది కూడా ఉన్నారు. ఈ విషయం తెలిసి పరిసర గ్రామాల ప్రజలు 12 గంటల పైన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మరోవైపు పోలీసులూ అక్కడికి వచ్చి వివరాలు తెలుసుకున్నారు. కాగా, మృతుడికి భార్య, కుమార్తె ఉన్నారు. ఈ ఘటనతో శేషాపురం సమీప గ్రామాల్లో విషాదం.. భయాందోళన నెలకొన్నాయి.



రాకేష్‌చౌదరి (ఫైల్‌ఫొటో)



రాకేష్‌చౌదరి మృతదేహం

మనిషిని మానవీయం చేసేదే ఆదర్శం

వెంటాడే జ్ఞాపకాలు పుస్తకావిష్కరణ సభలో ప్రొఫెసర్ హరగోపాల్



తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మనిషిని మానవీయం చేసేదే గొప్ప ఆదర్శమని పౌర హక్కుల నేత, హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ రిటైర్డు ప్రొఫెసర్ జి. హరగోపాల్ అన్నారు. తిరుపతిలో శనివారం సీహెచ్ శివారెడ్డి రాసిన వెంటాడే జ్ఞాపకాలు పుస్తకాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ, 1960-80 ల మధ్య మానవీయ కలను సాకారం చేయడం కోసం ప్రపంచమంతా సంఘర్షణ జరిగిందన్నారు. తెలుగు నేలపైనా నక్సలైట్ ఉద్యమ వెల్లువ ఈ క్రమంలో వచ్చిందేనన్నారు. ఈ ప్రభావానికి లోనై, తనలోని భయాలను కూడా నిర్భయంగా చెప్పిన శివారెడ్డి అభినందనీయుడన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ, యూనివర్సిటీ రోజుల్లో శివారెడ్డి పాల్గొనే ఉద్యమానికి తాను సహకరించేవాడినని తెలిపారు. తాను చేపట్టే కార్యక్రమాలకు శివారెడ్డి సలహాలు తీసుకునేవాడినని గుర్తు చేసుకున్నారు. టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకరరెడ్డి మాట్లాడుతూ, శ్రీశ్రీ రాసిన కరపత్రాన్ని ఆనాటి సీఎం జలగం వెంగళరావుకు శివారెడ్డితో కలిసి తాను ధైర్యంగా ఇచ్చిన సంఘటన తలచుకుంటే ఇప్పటికీ ఒళ్లు పులకరిస్తుందన్నారు. ఇప్పటికీ ఈ ధైర్యం కోల్పో లేదన్నారు. స్వయం కృషితో ఆర్థికంగా, రాజకీయంగా పెద్దిరెడ్డి ఎదిగారని సభలో భూమన కొనియాడారు. శ్వేత మాజీ డైరెక్టర్ భూమన్ అధ్యక్షతన జరిగిన పుస్తకావిష్కరణ సభలో ఎంపీ గురుమూర్తి, మేయర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, వైసీపీ నేత జూపూడి ప్రభాకరరావు, శైలకుమార్, సాకం నాగరాజ, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సాహిత్యాభిమానులు పాల్గొన్నారు.

కూటమి నేతల సహకారంతోనే జిల్లాకు రెండో స్థానం

● ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు

చిత్తూరు సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సీఎం నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ర్యాంకుల జాబితాలో జిల్లాకు రెండో స్థానం లభించడం హర్షణీయమని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి నేతలు, కార్యకర్తల సహకారంతోనే ఇది సాధ్యమైందని తెలిపారు. సీఎం ఇచ్చిన ప్రోత్సాహంతోనే ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. చిత్తూరు పార్లమెంటు సర్వతోముఖాభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నామని వివరించారు. పల్లె ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు తదితర అభివృద్ధి పనులకోసం రూ.5 కోట్లకుపైగా ఎంపీ నిధులు కేటాయించామన్నారు. పాకాల రైల్వే డిపో ఏర్పాటుతో జిల్లా రూపురేఖలు మారనున్నాయని తెలియజేశారు.ఎంఎస్ఎంఈల ద్వారా యువత ఉజ్వల భవిష్యత్‌కు పునాదివేస్తామన్నారు. జిల్లాలో మ్యాంగో బోర్డు నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నామని, చిత్తూరు పార్లమెంటు పరిధిలో కేంద్రీయ విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పే దిశగా ముందుకు సాగుతున్నామని వివరించారు.

పెట్రోలుతో రైతు కుటుంబం ఆందోళన



సచివాలయం ఎదుట ఆందోళన చేస్తున్న రైతు కుటుంబం

శాంతిపురం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): తమ భూమిని వేరే వారి పేరిట మార్చారంటూ ఓ రైతు కుటుంబం పెట్రోలు బాటిళ్లతో శాంతిపురం సచివాలయం ఎదుట నిరసన తెలిపారు. బాధితుల కథనం మేరకు.. శాంతిపురం మండలం నాయనపల్లెకు చెందిన లక్ష్మమ్మకు 30. సొన్నేగానిపల్లెలో కుప్పం-పలమనేరు జాతీయ రహదారి పక్కన 40 సెంట్ల భూమి ఉంది. ఇటీవల రెవెన్యూ అధికారులు కర్ణాటక రాష్ట్రం చిన్నకొత్తూరుకు చెందిన వ్యక్తి పేరిట మార్చారు. ఆ భూమి తప్ప లక్ష్మమ్మ కుటుంబానికి ఎటువంటి ఆధారం లేదు. ఈ విషయమై లక్ష్మమ్మ కుటుంబ సభ్యులు రెవెన్యూ అధికారులను అడగడంతో నిర్లక్ష్యంగా సమాధానాలు ఎదురయ్యారు. దీంతో శనివారం కుటుంబ సభ్యులతో కలిసి పెట్రోలు బాటిళ్లతో శాంతిపురం సచివాలయం ఎదుట ఆందోళనకు దిగారు. తమకు న్యాయం జరగకపోతే కుటుంబం మొత్తం ఆత్మహత్య చేసుకుంటామని విలపించారు. ఈ విషయమై తహసీల్దారు శివయ్య స్పందిస్తూ తమ సిబ్బంది సక్రమంగానే ఆన్‌లైన్‌లో పేరు మార్చి ఉంటారని.. పరిశీలించి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఆర్డీవో శ్రీనివాస రాజుకు వినతిపత్రం అందించారు. విచారించి న్యాయం చేస్తామని వారికి హామీ ఇచ్చారు.

తిరుమలలో అలంకరణ వివాదం

● దాత ఏర్పాటు చేసిన విగ్రహాలను తొలగించిన టీటీడీ



ఆలయం ముందు ఏర్పాటు చేసిన విగ్రహాలు

తిరుమల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా తిరుమలలో ఏర్పాటు చేసిన అలంకరణ విషయంలో శనివారం వివాదం నెలకొంది. రూ.కోట్లతో అలంకరణలు చేస్తే ఎలాంటి సమాచారం లేకుండా తొలగించారంటూ ఓ దాత శనివారం ఆలయం ముందు ఆవేదన వ్యక్తం చేశారు. ఏటా వైకుంఠ ద్వార దర్శన సమయాల్లో దాతల సహకారంతో అలంకరణలు చేయడం ఆనవాయితీ. పదిరోజుల పాటు జరిగే వైకుంఠద్వార దర్శనాల సమయంలో తొలిరోజు, నాలుగో రోజు, ఏడో రోజు టీటీడీ ఉద్యానవనం విభాగం నూతన అలంకరణలు చేస్తుంది. ఇందులో భాగంగా చివరిగా అలంకరణకు కర్ణాటకకు చెందిన సునీత తిమ్మగౌడ అనే దాతకు అవకాశం కల్పించారు. ఆమె వివిధ ప్రాంతాల నుంచి నిపుణులను తీసుకొచ్చి శుక్రవారం సాయంత్రం అలంకరణలు మొదలుపెట్టి శనివారం ఉదయానికి పూర్తిచేశారు. విదేశాల నుంచి తెప్పించిన పుష్పాలతో పాటు వివిధ దేవతామూర్తుల విగ్రహాలనూ ఏర్పాటు చేశారు. తనకు సమాచారం ఇవ్వకుండా విగ్రహాలను అక్కడ్నుంచి తొలగించి, ట్రాక్టర్‌లోకి ఎక్కించారంటూ దాత సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. టీటీడీ సిబ్బంది ఇలా వ్యవహరించడం దారుణమని, తమ మనోభావాలు దెబ్బతిన్నాయంటూ కంటతడి పెట్టారు. ఆలయం ముందు ఆవేదన వ్యక్తం చేస్తున్న ఆమెను టీటీడీ విజిలెన్స్, పోలీసులు, అధికారులు అడ్డుకున్నారు. వారికి నచ్చజెప్పి అక్కడి నుంచి పంపేశారు.

సంప్రదాయం కాదని..

శ్రీవారి ఆలయ ప్రాంగణంలో నమూనా విగ్రహాలను తీసుకువచ్చి అలంకరించడం సంప్రదాయం కాదని దాతలకు అర్చకస్వాములు వివరించారని టీటీడీ తెలిపింది. ఈ ఘటనపై శనివారం రాత్రి ఓ ప్రకటన ద్వారా వివరణ ఇచ్చింది. 'శనివారం ఓ దాత రంగనాయకుల మండపంలో స్వామి, దేవేరుల నమూనా విగ్రహాలను ఉంచి అలంకరణలు చేశారు. ఇలా చేయడం సంప్రదాయం కాదని దాతకు అర్చకులు వివరించారు. అర్చకుల సూచన మేరకు మిగిలిన పుష్పాలంకరణలను పూర్తిచేసి, నమూనా విగ్రహాలను దాత బయటకు తీసుకెళ్లారు. లోపల జరిగిన విషయాన్ని బయటవారితో చెప్పానని, అన్యదా భావించవద్దని దాత అధికారులను కోరారు. కేవలం టీటీడీ సూచించిన ప్రాంతంలో మినహా బయట విగ్రహాలను తీసుకొచ్చి ఆలయ ప్రాంగణంలోపల అలంకరణ చేయరాదని దాతకు సూచించాం' అని ఆ ప్రకటనలో టీటీడీ పేర్కొంది.

విశ్రాంత విద్యుత్ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ

వంద సవర్ల బంగారం, రూ.60లక్షల అపహరణ

చిత్తూరు అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఓ విశ్రాంత విద్యుత్ ఉద్యోగి ఇంట్లో భారీ చోరీ జరిగింది. వంద సవర్ల బంగారం, రూ.60లక్షల అపహరించుకెళ్లారు. స్థానికులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు నగరంలోని 75 దొడ్డిపల్లె జయచంద్రకాలనీలో సెల్వరాజ్ తన భార్యతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈయన ఎనిమిది నెలల కిందట విద్యుత్‌శాఖలో ఏఈగా పదవీ విరమణ చెందారు. పెద్ద కుమార్తె దొడ్డిపల్లె కొత్త కోన రోడ్డులో నివాసం ఉంటోంది. కొద్ది రోజుల కిందట ఆమె అత్త మరణించి.. పదో రోజు శుభస్వీకరణ కార్యక్రమాన్ని చేశారు. దీంతో శుక్రవారం సెల్వరాజ్ దంపతులు ఆ కార్యక్రమానికి వెళ్లారు. రాత్రి పది గంటలు దాటడంతో కుమార్తె ఇంట్లోనే నిద్రపోయారు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి సెల్వరాజ్ ఇంట్లోకి దొంగలు చొరబడి.. బీరువాను పగులగొట్టారు. అందులోని వంద సవర్ల బంగారం, రూ.60 లక్షలను అపహరించుకెళ్లారు. శనివారం సెల్వరాజ్ దంపతులు తమ కుమార్తెతో కలిసి ఇంటికి వచ్చారు. తాళం తెరిచి ఉండటంతో లోపలకెళ్లి చూడగా బీరువా పగులగొట్టి ఉంది. అందులో ఉండాల్సిన బంగారం, నగదు కనబడకపోవడంతో ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

తిరుమలలో హీరోయిన్ మీనాక్షి చౌదరి



తిరుమల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): సినీ హీరోయిన్ మీనాక్షి చౌదరి శ్రీవారి దర్శనార్థం శనివారం తిరుమలకు వచ్చారు. 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమా విజయవంతం కావడంతో చిత్ర బృందం తిరుపతికి గ్రాటిట్యూడ్ పర్యటన ఖరారు చేసింది. ఇందులో భాగంగా చిత్ర హీరోయిన్ మీనాక్షి చౌదరి శనివారం రాత్రి తిరుమలలోని మైహోం అతిథి గృహానికి చేరుకున్నారు. ఆదివారం ఉదయం ఆమె శ్రీవారిని దర్శించుకోనున్నారు.

వేద వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా తారకరామకుమారశర్మ



అభినందిస్తున్న వీసీ ఆచార్య రాణీసదాశివమూర్తి

తిరుపతి (విశ్వవిద్యాలయాలు), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా ఆచార్య తారకరామకుమారశర్మ నియమితులయ్యారు. ఈ మేరకు వీసీ ఆచార్య రాణీసదాశివమూర్తి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకూ రిజిస్ట్రార్‌గా వ్యవహరించిన ఆచార్య రాధేగోవిందత్రిపాఠి ఏడాది పాలనా కాలం పూర్తి కావడంతో ఆ స్థానంలో ఆచార్య తారకరామకుమారశర్మను నియమించారు. శనివారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. కృష్ణయజుర్వేద విభాగానికి చెందిన తారకరామకుమారశర్మ 2009లో ఆ విభాగంలో అధ్యాపకుడిగా చేరారు. 15 ఏళ్లుగా బోధన, పరిశోధన, విస్తరణ, పాలనా రంగాల్లో సేవలు అందించారు. గతంలో కృష్ణయజుర్వేద విభాగాధిపతిగా, యూనివర్సిటీ డీన్‌గా, పరీక్షల నియంత్రణ అధికారిగా, ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా పనిచేశారు. ఆయన్ను పలువురు అధికారులు, అధ్యాపకులు, విద్యార్థులు అభినందించారు.

వెటర్నరీ వర్సిటీ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా శ్రీలత

తిరుపతిరూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎస్వీ వెటర్నరీ వర్సిటీ ఎఫ్ఏసీ రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ సీహెచ్ శ్రీలత నియమితులయ్యారు. ఈ మేరకు వర్సిటీ వీసీ ప్రొఫెసర్ జేవీరమణ ఆదేశాల మేరకు రిజిస్ట్రార్ పి.రవికుమార్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 21 నుంచి మార్చి 15వ తేదీ వరకు వర్సిటీ రిజిస్ట్రార్ సెలవుపై యూఎస్ఏ సందర్శనకు వెళ్తున్న కారణంగా డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్(డీఆర్)గా వ్యవహరిస్తున్న శ్రీలతకు ఎఫ్ఏసీ బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులను జారీ చేశారు.

పలమనేరు
కుప్పం/పుంగనూరు

ఇంటికో పారిశ్రామికవేత్త తయారు కావాలి



మహిళా సంఘాలకు నమూనా చెక్కును అందిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

వి.కోట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో ఇంటికో పారిశ్రామిక వేత్తను తయారు చేయడమే లక్ష్యంగా సీఎం అడుగులు వేస్తున్నారని, ప్రభుత్వ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఇంటికో మహిళా పారిశ్రామిక వేత్త తయారు కావాలని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శనివారం వి.కోట మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరిగిన స్వయం సహాయక సంఘాల మెగా రుణమేళా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే రూ. 12.62 కోట్ల రుణాల చెక్కును మండల సమాఖ్యకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా రాణించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ రామచంద్రనాయుడు, మండల టీడీపీ అధ్యక్షులు రంగనాథ్, కార్యదర్శి ఈశ్వర్, నాయకులు రాంబాబు, చౌడప్ప, శబరీస్, విశ్వనాథ్, ఉదయ్, సతీష్, రామూర్తి, దిలీప్, విజయ్, శివ, ఎంపీడీవో ఈశ్వరన్, ఏపీఎం లావణ్య, సీసీలు శాంతమ్మ, మండల సమాఖ్య, గ్రామ సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అందరూ సమన్వయంతో పనిచేయాలి

వి.కోట, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శనివారం వి.కోటలో మండల స్థాయి అధికారులతో శాఖల వారీగా ఆయన సమీక్షించారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలన్నారు. అభివృద్ధి పనుల అమలులో అలసత్వాన్ని ఉపేక్షించేది లేదన్నారు. గృహనిర్మాణాల పురోగతిపై అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు రామచంద్రనాయుడు, రంగనాథ్, రాంబాబు, ఈశ్వర్, చౌడప్ప, సోము, విశ్వనాథ్, హరి, తహసీల్దార్ పార్వతి, ఎంపీడీవో ఈశ్వరన్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ స్టాలిన్, పీఆర్ ఏఈ శ్రీనివాస్, ఏపీవోలు గౌరీశంకర్, లావణ్య, ఇతర శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఉల్లాస్ వలంటీర్లు చిత్తశుద్ధితో పనిచేయాలి



సోమలలో మాట్లాడుతున్న ఎంపీడీవో నారాయణ

సోమల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉల్లాస్ వాలంటీర్లు ఇష్టపడి బాధ్యతగా పనిచేయాలని ఎంపీడీవో నారాయణ తెలిపారు. శనివారం స్థానిక స్త్రీశక్తి కార్యాలయంలో మండలంలో ఎంపిక చేసిన వలంటీర్లకు అక్షరాస్యత సాధనకు ప్రభుత్వం అందజేసిన వివిధ బోధన పరికరాలను అందజేశారు. అక్షరాస్యత సాధనకు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఏపీఎం శివ, సీసీలు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

క్రీడలపై మక్కువ పెంచుకోవాలి



పెద్దఉప్పరపల్లెలో వాలీబాల్ టోర్నీ విజేత జట్టు

సోమల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): యువత క్రీడలపై మక్కువ పెంచుకోవాలని మాజీ వైస్ ఎంపీపీ ఉమాపతి నాయుడు పేర్కొన్నారు. శనివారం పెద్దఉప్పరపల్లె ఉన్నత పాఠశాలలో పశువుల పండుగను పురస్కరించుకుని వాలీబాల్ టోర్నమెంట్‌ను నిర్వహించారు. వివిధ జట్ల మధ్య పోటీలను ప్రారంభించారు. విన్నర్‌గా నలిచిన పెద్దఉప్పరపల్లె, రన్నర్‌గా నిలిచిన నాగిళ్లవారిపల్లె జట్లకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు హేమగిరి, మాజీ సర్పంచి బాలాజీ నాయుడు, రెడ్డెప్ప నాయుడు, యశ్వంత్ నాయుడు, పెద్దరెడ్డెప్ప, దినేశ్ తదితరులు పాల్గొన్నారు.

రైలు ప్రయాణికుల సమస్యలు పరిష్కరించండి



రైల్వే అధికారి పరీక్షిత్‌కు వినతిపత్రం ఇస్తున్న జగదీశ్‌బాబు తదితరులు

కుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కుప్పం రైల్వే స్టేషన్‌లో మూడో ప్లాట్‌ఫామ్ పనులు జరుగుతున్నందున ఈనెల 21 నుంచి ఫిబ్రవరి నెల 8 వరకు ఈ స్టేషన్‌లో ఏ రైలుకు స్టాపింగ్ ఇవ్వబోమని రైల్వే శాఖ ప్రకటించిన నేపథ్యంలో రైల్వే అధికారులను శనివారం సాయిమాతా సేవాట్రస్టు అధ్యక్షుడు జగదీశ్‌బాబు కలిశారు. బెంగళూరులోని దక్షిణ పశ్చిమ రైల్వే అదనపు డివిజనల్ మేనేజర్ పరీక్షిత్ మెహన్పూరియా, సీనియర్ రైల్వే డివిజనల్ మేనేజరు కృష్ణారెడ్డితోపాటు ఇతర అధికారులను కలిసి రైలు ప్రయాణికులకు ఎదురయ్యే ఇబ్బందులు వివరించారు. మొత్తం 19 రోజులపాటు కుప్పంనుంచి బెంగళూరు వెళ్లే అన్ని రైళ్ల స్టాపింగ్ కుప్పంలో రద్దు చేయడంవల్ల సాధారణ ప్రయాణికులతోపాటు, రోజూ ఉద్యోగ, ఉపాధి కుప్పం నియోజకవర్గం నుంచి బెంగళూరుకు రాకపోకలు సాగించే వారు తీవ్రంగా ఇబ్బంది పడుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రత్యామ్నాయంగా పొరుగున ఉన్న గుడుపల్లె, ముల్లానూరు రైల్వే స్టేషన్లలో తాత్కాలింగా అన్ని రైళ్లను నిలుపుదల చేయాలని విన్నవించారు. తాము రెండు రోజుల్లో కుప్పం వచ్చి రైళ్ల నిలుపుదలకు గల అవకాశాలు పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. జగదీశ్‌బాబుతోపాటు కుప్పం వాసులైన రాజు, విజయ్ కుమార్, మురుగన్, అశోక్ తదితరులు రైల్వే అధికారులను కలిసినవారిలో ఉన్నారు.

సరోజమ్మ మృతదేహానికి ఎమ్మెల్యే నివాళి

గంగవరం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండల టీడీపీ సీనియర్ నాయకులు గవన్నశెట్టి తల్లి సరోజమ్మ మృతికి ఎమ్మెల్యే అమరనాథరెడ్డి నివాళులర్పించారు. మండలంలోని కూర్నిపల్లె గ్రామానికి చెందిన సరోజమ్మ అనారోగ్యంతో శుక్రవారం రాత్రి మృతిచెందింది. సరోజమ్మ మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి స్థానిక నాయకులతో కలిసి శనివారం కూర్నిపల్లె గ్రామానికి చేరుకుని సరోజమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కార్యక్రమంలో టీడీపి మండల అధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, ప్రసాద్‌నాయుడు, మురళి, బాలాజి, నదీమ్ లతోపాటు పలువురు పాల్గొన్నారు.

నేడు రామకుప్పంలో ఉచిత కంటి చికిత్స శిబిరం

రామకుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా అంధత్వ నివారణ సంస్థ, కుప్పం పీఈఎస్ వైద్యకళాశాల ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం రామకుప్పం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యస్వామి ఆలయ ఆవరణలో ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు సీతాపతి తెలిపారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే ఈ శిబిరంలో రోగులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తారని పేర్కొన్నారు.



కుప్పంలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న పీఎస్ తదితరులు



పుంగనూరులో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న టీడీపీ నాయకులు



కల్లూరులో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళి



పలమనేరులో నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

పలమనేరు, జనవరి18 (ఆంధ్రజ్యోతి): పలమనేరులో శనివారం దివంగత తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్టీరామారావు వర్ధంతిని ఆపార్టీ నాయకులు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పలమనేరు బాలాజీ కోఆపరేటివ్ సూపర్‌బజార్ అధ్యక్షులు ఆర్.వి.బాలాజీ, పలమనేరు పట్టణ టీడీపీ అధ్యక్షులు ఆర్‌బీసీ కుట్టి, నాయకులు సుబ్రహ్మణ్యం గౌడు, నాగరాజు, ఖాజా, చిన్నా, కిరణ్, మదన్‌మోహన్, ప్రమీలా,సుధాకర్, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజల హృదయాల్లో.. ఎన్టీఆర్‌కు సుస్థిర స్థానం

● వాడవాడలా ఘనంగా వర్ధంతి వేడుకలు



బైరెడ్డిపల్లెలో ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి, నాయకులు

సోమల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా నాయకుడిగా ప్రజల హృదయాల్లో ఎన్టీఆర్ స్థానం సుస్థిరంగా ఉందని మండల పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం సోమల బస్టాండ్‌లో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి పూజలు చేపట్టారు. అలాగే పెద్దఉప్పరపల్లె లో వర్ధంతి వేడుకలు జరిపారు. కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు సి. సుబ్రహ్మణ్యం నాయుడు, ఉమాపతినాయుడు, శ్రీనివాసులు నాయుడు, అష్రఫ్ అలీ, రమేశ్ నాయుడు, పి. శ్రీనివాసులు, పీవీ. శివశంకర్, చినబాబు, రమణయ్య, సుబ్బరాయుడు, బాలాజీ నాయుడు, భాను ప్రకాశ్ నాయుడు, సుబ్రహ్మణ్యం యాదవ్, బాబురావ్, వరదం జనార్ధన్, పీ.ఎం. మల్లికార్జున, చాణుక్య, వేణుగోపాల్ నాయుడు, భాగ్యమ్మ, ఈశ్వర్ యాదవ్, రఫీ, వైవీ. సుబ్బయ్యశెట్టి, బాలకృష్ణమ నాయుడు, రెడ్డిశేఖర్, శంకర్, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

●కుప్పం: నందమూరి తారక రామారావు బడుగుల దేవుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. కుప్పంలో శనివారం తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారకరామారావు వర్ధంతిని టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ బస్టాండు కూడలిలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏపీఎస్ ఆర్టీసీ వైస్ చైర్మన్ పీఎస్ మునిరత్నం, టీడీపీ విస్తరణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ బీఆర్.సురేశ్‌బాబు, టీడీపీ కుప్పం మున్సిపల్, మండల అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్‌లతోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కుప్పం పట్టణం కొత్తపేట ఆటో స్టాండ్ సర్కిల్లో కొత్తపేట టీడీపీ ఇన్‌చార్జి అప్పు ముఖేశ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో అప్పు ముఖేశ్‌తోపాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పి.గోపీనాథ్, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యేంద్ర శేఖర్, నాయకులు జాకిర్, అన్సర్‌బాషా, వరదరాజులు, మణి, ఉమాపతి, వాసు, మునియప్ప, ఉదయ్‌కుమార్, సుకుమార్, మహేంద్ర, రాహుల్, లోకేశ్, సల్మాన్, కృష్ణ, జీఆర్.మురళి తదితరులు పాల్గొన్నారు. కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ సచివాలయంలో రాష్ట్ర తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అలాగే కుప్పం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు కూడలిలో గల ఎన్టీఆర్ విగ్రహానికి జనసేన నియోజకవర్గ అధ్యక్షుడు నరేశ్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు, జన సైనికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

●సదుం: దివంగత మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతిని శనివారం సదుంలోని టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించాయి. స్థానిక బస్టాండు కూడలిలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ రెడ్డిప్రసాద్ రెడ్డి, శ్రీనివాస రెడ్డి, మహేశ్వర రెడ్డి, జ్యోతీశ్వర రెడ్డి, అమరనాథ్ గౌడ్, నారాయణ గౌడ్, పవన్ కుమార్, ప్రసాద్ రెడ్డి, వసంత్ కుమార్, కృష్ణయ్య, సునీల్ రెడ్డి, కుమార్, ఈశ్వర రెడ్డి, కేశవ రెడ్డి, దేవేందర్ యాదవ్, వెంకటరమణా రెడ్డి, ఈశ్వర రెడ్డి, ఆనంద్ రెడ్డి, మస్తాన్, ఇర్షాద్, గౌతమ్ రెడ్డి, జగన్, కార్యకర్తలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పాల్గొన్నారు.

●బైరెడ్డిపల్లె: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీఆర్ వర్ధంతిని శనివారం బైరెడ్డిపల్లెలో టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు కిశోర్‌గౌడు, ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యంశెట్టి, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

●పుంగనూరు: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ పేదల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోయారని టీడీపీ నాయకులు కొనియాడారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నాయకులు శ్రీకాంత్, సీవీరెడ్డి, మాధవరెడ్డి, వెంకటముని, పోలీస్ గిరి, సుబ్రహ్మణ్యంరాజు, దేశాధి ప్రకాశ్, కృష్ణానాయక్, రత్నమ్మ, శమీపతి, రామకృష్ణనాయక్, రామకృష్ణమరాజు, విశ్రాంత డీఎస్పీ సుకుమార్, రామయ్య, కవిత, గంగాధర్, సుబ్రహ్మణ్యం, మోహన్‌నాయుడు, ప్రసాద్, కిరణ్, జనసేన నాయకులు విరూపాక్షి, చిన్నరాయల్, బాలాజీనాయక్, హరినాయక్ తదితరులు పాల్గొన్నారు.

●వి.కోట: తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు ప్రజలకు చేసిన సేవలు మరువలేనివని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి అన్నారు. శనివారం వి.కోటలో ఆయన వర్ధంతిని పురస్కరించుకుని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళలకు దుస్తులు, ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ రామచంద్రనాయుడు, మండల పార్టీ అధ్యక్షులు రంగనాథ్, ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, నేతలు రాంబాబు, చౌడప్ప, సుబ్బన్న, సతీష్ రామూర్తి, కృష్ణప్ప, విశ్వనాథ్, హరినాథరెడ్డి, నారాయణస్వామి, నాగరాజు, ఇక్బాల్, కోదండ, శివకుమారి, లక్ష్మన్, భక్తా, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

● చౌడేపల్లె: టీడీపీ వ్యవస్థాపకులు, మాజీ సీఎం ఎన్టీఆర్ వర్ధంతి స్థానిక టీడీపీ నాయకులు ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక బస్టాండులో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పేదలకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కళ్యాణ్, మహ్మద్‌గని, అమీద్‌ఖాన్, చంద్రమౌళి, రమేష్, ప్రభాకర్, వెంకటరమణ, నారాయణరాజు, బాలాజి, రెడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

●కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు నాలుగురోడ్ల కూడలిలో శనివారం టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శులు ధనంజయనాయుడు, సుబ్బారెడ్డి, నాయకులు కుమార్‌రెడ్డి, గోపినాయుడు, మునికృష్ణమనాయుడు, నారాయణస్వామినాయుడు, ధనంజయనాయుడు, మహేష్, రమేష్, రవినాయుడు, సుబ్రహ్మణ్యంనాయుడు, కరుణాకర్‌నాయుడు, అనిల్‌కుమార్, అబ్బాస్, నూర్‌బాషా, పూల రమేష్, రామకృష్ణమనాయుడు, చెంగల్రాయనాయుడు, సురేంద్ర, రవీంద్రారెడ్డి, నాగరాజనాయుడు, సుదర్శన్ నాయుడు, ఈఎం రత్నం, ముద్దుస్వామినాయుడు, మోహన్‌దాస్, బాబయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

●రొంపిచెర్ల: స్థానిక కూడలిలో శనివారం ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి టీడీపీ నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. రాష్ట్ర కురబ కార్పోరేషన్ డైరెక్టరు, మండల టీడీపీ పార్టీ అధ్యక్షుడు ఉయ్యాలరమణ, రాష్ట్ర చర్మకారుల సంఘం సెక్రటరీ సద్దల హరిప్రసాద్, నాయకులు జూపల్లె మధుసూదననాయుడు, ముదుకృష్ణ, అమరనాధరెడ్డి, బి.మదన మోహన్‌రెడ్డి, వెంకట్రమణ, మొగల్ మహమ్మదాలిబేగ్, అబూబక్కు, మెకానిక్‌రఫీ, బాబులాల్, రామమూర్తి, మేడసాని రవినాయుడు, ఈశ్వరయ్య, తులసీరాం, మదరసా కమిటీ చైర్మన్ గౌస్‌పీర్‌ఖాన్, వార్డుమెంబర్లు నాగరాజ, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల
సమస్యలు పరిష్కరించాలి



క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఆనందబాబు తదితరులు

పలమనేరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పంచాయతీ కార్యదర్శుల సంఘం ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్లను ఎన్జీవో సంఘ కార్యాలయంలో సంఘ నియోజవర్గ అధ్యక్షులు ఆనందబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం ఆసోసియేట్ అధ్యక్షులు హరి మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామాల్లో ప్రజలకు నిత్యావసర సేవలను అందిస్తూ కీలకమైన పాత్ర నిర్వహిస్తున్నారన్నారు. పదోన్నతులు కల్పించి ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని కోరారు. నాయకులు బీఎన్ సుధాకరరావు, కార్యదర్శి జయమ్మ, హరి, సురేష్ బాబు, వేణుగోపాల్, మధు, జఫరుల్లా, రాంబాబు, గణేష్, సురేష్, బిందు, జయకుమార్, బాలాజి, విజయ్, కిరణ్, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా నవోదయ పరీక్షలు

పలమనేరు, జనవరి 18 (ఆంధ్ర జ్యోతి) : పలమనేరులో శనివారం నవోదయ పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయి. పలమనేరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల సెంటరులో డిపార్టుమెంట్ అధికారిణి లీలారాణి, చీఫ్‌గా గణపతినాయుడు వ్యవహరించారు. కేంద్రంలో 192 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా అందులో 146 మంది హాజరుకాగా 46 మంది గైర్హాజరయ్యారు. బాలికోన్నత పాఠశాలలోనూ పరీక్ష నిర్వహించారు.

30 లీటర్ల సారా స్వాధీనం



కుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కుప్పం మండలంలో శనివారం ఎక్సైజ్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. చిన్నవొబ్బ గ్రామానికి చెందిన రాజు, చలపతిల నుంచి 10 లీటర్లు, అదే గ్రామానికి చెందిన టి.జయమ్మ, సి.మురుగేష్‌ల వద్ద నుంచి మరో 10 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై మోహన్ బాబు, చిత్తూరు ఎస్సై సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు పోలీసు స్టేషన్‌కు వెంకటేగౌడ

పలమనేరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి) : పలమనేరు పోలీసులు ఎన్నికల అనంతరం నమోదు చేసిన కేసుకు సంబంధించి విచారణకు శనివారం పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ వచ్చారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు కృష్ణమూర్తి, ముజ్జు, మున్సిపల్ కౌన్సిలర్లు పోలీసు స్టేషన్‌కు వచ్చారు.

మృతురాలి కుటుంబానికి టీడీపీ ఆర్థికసాయం

రామకుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఉన్సిగానిపల్లె పంచాయతీ గోవిందపల్లెలో టీడీపీ కార్యకర్త సుబ్బక్క శనివారం అనారోగ్యంతో మృతి చెందింది. టీడీపీ యూనిట్ ఇన్‌చార్జి రామ్మూర్తి, ఎస్సీసెల్ జిల్లా కార్యదర్శి జయశంకర్, పార్టీ పంచాయతీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి స్థానిక నేతలతో కలిసి సుబ్బక్క మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం మృతురాలి కుటుంబసభ్యులకు పార్టీ తరపున రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

హెల్మెట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలి



హెల్మెట్లు ధరించి ర్యాలీ చేస్తున్న పశుసంవర్ధక శాఖ సిబ్బంది

పుంగనూరు రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వాహనదారులు హెల్మెట్లు ధరించి ప్రాణాలను కాపాడుకోవాలని పశువర్థక శాఖ సహాయ సంచాలకులు మనోహర్ కోరారు. శనివారం స్థానిక పశువుల ఆసుపత్రి సిబ్బందితో హెల్మెట్లు ధరించి వాహనాలు నడపడంతో కలిగే ప్రయోజనాలను వివరించారు. ప్రజలకు హెల్మెట్లు ధరించడంపై అవగాహన కల్పిస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పుంగనూరు, చౌడేపల్లె మండలాల పశువైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి



రోజా (ఫైల్ ఫొటో)

గుడుపల్లె, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వివాహిత అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం గుడుపల్లె మండలంలో గుండ్లసాగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గుండ్లసాగరం గ్రామానికి చెందిన గోవిందప్ప కుమారుడు సురేంద్రబాబుకు (35)కు సోడిగానిపల్లె పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన శ్రీరాముల కుమార్తె రోజా(24)తో 3 సంవత్సరాల క్రితం వివాహమైంది. భర్తకు గుండ్లసాగరంలో ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు భార్య రోజాకు తెలియడంతో వీరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి భార్యభర్తలిద్దరూ గొడవపడ్డారు. శనివారం ఉదయం రోజా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డీఎస్పీ పార్థసారథి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రీనివాసులు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాలీబాల్ అసోసియేషన్‌కు రూ.లక్ష విరాళం



రూ.లక్ష విరాళం అందజేస్తున్న జనసేన నాయకులు

పుంగనూరు రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర పారా వాలీబాల్ అసోసియేషన్‌కు జనసేన నాయకుడు వీఎస్ ఆర్ బిల్డర్స్ అండ్ డెవలపర్స్ అధినేత కోలా సోమశేఖర్ రూ.లక్ష విరాళం అందజేశారు. శనివారం విజయవాడలో రాష్ట్ర సివిల్స్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్ శివదత్తుతో కలసి విరాళం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగులతో ఈనెల 27న తునిలో నిర్వహించు పారా వాలీబాల్ క్రీడల అవసరాల కోసం తన వంతుగా సహాయ సహకారాలు అందజేస్తున్నట్లు ఆయన వివరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు పగడాల రమణ, రాయల్ కుమార్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠువ్యాధిపై అవగాహన తప్పనిసరి



కొలమాసనపల్లిలో అవగాహన ర్యాలీ

పలమనేరు, జనవరి18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కొలమాసనపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సుధారాణి ఆధ్వర్యంలో శనివారం కుష్టువ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ మధు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

● బైరెడ్డిపల్లె: ఈనెల 20 నుంచి ఫిబ్రవరి 2 వరకు గ్రామాల్లో కుష్టువ్యాధిపై ఇంటింటి సర్వే చేపట్టాలని బైరెడ్డిపల్లె పీహెచ్‌సీ వైద్యాధికారి విజయచందర్ వైద్యసిబ్బందికి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో శనివారం వైద్యసిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమావేశంలో సీహెచ్‌వో అనురాధ, ఆరోగ్యవిద్యాధికారి సావిత్రి, సూపర్‌వైజర్ గోపి, ఏఎన్‌ఎంలు, ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

సారా విక్రేత అరెస్ట్

పుంగనూరు రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నాటు సారా విక్రేతను శనివారం అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సురేశ్‌రెడ్డి తెలిపారు. పత్రపల్లెతాండాకు చెందిన రమణనాయక్(37) సారా విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు అతడిని అదుపులోకి తీసుకొని 50 లీటర్ల సారాను స్వాధీనం చేసున్నట్లు పేర్కొన్నారు.

స్వచ్ఛాంధ్రతోనే స్వర్ణాంధ్ర సాధ్యం



కుప్పంలో పరిసరాలను శుభ్రం చేయిస్తున్న మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు

కుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛంగా ఉంటేనే స్వర్ణాంధ్ర సుసాధ్యమవుతుందని మున్సిపల్ కమిషనర్ వి.శ్రీనివాసరావు అన్నారు. కుప్పంలో శనివారం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో జరిగిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని దగ్గరుండి పారిశుధ్య సిబ్బందిచే పరిసరాలను శుభ్రం చేయించారు.

●సోమల: పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం సాధ్యమని.. ఇందుకు స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో నారాయణ తెలిపారు. శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అధికారులు, ఉద్యోగులు స్వచ్ఛ దివస్ ప్రతిజ్ఞ చేశారు. ప్రతి మూడో శనివారం ప్రభుత్వ కార్యాలయాల వద్ద పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం జరపాలన్నారు. ఎంఈవో శివరత్న, ఈవోపీఆర్డీ లక్ష్మీదేవి, టీడీపీ మండల అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం నాయుడు, ఎంపీవో దినకర్‌బాబు, ఏపీఎం శివ, కార్యదర్శులు పాల్గొన్నారు.

●పలమనేరు: ప్రభుత్వ ఆదేశాల మేరకు శనివారం పలమనేరులో స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ ఎస్వీ రమణారెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ సిబ్బంది, అధికారులు దినసరి కూరగాయల మార్కెట్, బాపూజీ ఉద్యానవనం, పురపాలక సంఘ కార్యాలయ ఆవరణాల్లో పారిశుధ్య చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఖాదర్‌మొహిద్దీన్, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

●పుంగనూరు: పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరముందని మున్సిపల్ కమిషనర్ మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పారిశుధ్య కార్మికులు, టీడీపీ నాయకులతో కలిసి ఆయన చెత్తను శుభ్రం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు శ్రీకాంత్, సీవీరెడ్డి, పోలీసుగిరి, దేశాధిప్రకాశ్, రామకృష్ణమరాజు, విశ్రాంత డీఎస్పీ సుకుమార్, సుబ్రహ్మణ్యంరాజు, నౌషాద్, ఏఈ కృష్ణవేణి, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు వారపు సంతలో పరిసరాలను శుభ్రం చేయిస్తున్న అధికారులు

కుప్పం తర్వాత జీడీనెల్లూరుకే అధికంగా సీసీరోడ్లు

● ప్రభుత్వ విప్ థామస్

గంగాధరనెల్లూరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కుప్పం తర్వాత గంగాధరనెల్లూరు నియోజకవర్గంలోనే సిమెంట్ రోడ్లు అధికంగా మంజూరు చేయించి నిర్మించడం జరిగిందని ప్రభుత్వ విప్ డాక్టర్ వి.ఎం.థామస్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణంలో పందిగుంటకు చెందిన 10 కుటుంబాలకు శనివారం టీడీపీ నేతలు, అధికారులతో కలిసి థామస్, కలెక్టర్ సుమిత్‌కుమార్, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ ఇంటిపట్టాలు పంపిణీ చేశారు. ఇంటి నిర్మాణానికి ప్రభుత్వపరంగా రూ.50వేల ఆర్థిక సాయం చేస్తామని థామస్ తెలిపారు. టీడీపీ నాయకులు ఎర్రగుంట్ల కృష్ణమనాయుడు, దేవపత్ని ధనంజయనాయుడు, దేవసుందరం, స్వామిదాస్, నియాజ్‌అలీ, కేతినేని లోకేష్‌నాయుడు, జ్యోతియాదవ్, లాయర్ శరవణకుమార్, నియోజకవర్గ జనసేన కన్వీనర్ పొన్న యుగంధర్, అధికారులు పాల్గొన్నారు.

ఎస్ఆర్‌పురం మండలంలో సుడిగాలి పర్యటన

శ్రీరంగరాజపురం: మండలంలో ప్రభుత్వ విప్ థామస్, కలెక్టర్ సుమిత్ కుమార్, ట్రైనింగ్ కలెక్టర్ హిమవంశి సుడిగాలి పర్యటన చేశారు. టీడీపీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నియోజకవర్గం ఎస్సీసెల్ అధ్యక్షుడు గుండయ్య, రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి బాలాజీ నాయుడు, నిరంజన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో ప్రసంగిస్తున్న థామస్, వేదికపై కలెక్టర్ సుమిత్‌కుమార్ తదితరులు

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

చిత్తూరు రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు ఆపరేషన్ పరిధిలో 33 కేవీ విద్యుత్ లైన్లు మరమ్మతుల కారణంగా ఆదివారం నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుంది. ఈ మేరకు ఈఈ మునిచంద్ర ఒక ప్రకటనలో తెలిపారు. కొంగారెడ్డిపల్లె, కట్టమంచి, ఆఫీసర్ లైన్, మురగానిపల్లె, సాంబయ్య కండ్రిగ, కామేశ్వరినగర్, విజయనగర్ కాలనీ, నీమ్ గార్డెన్, సీకేపల్లె, బీవీ రెడ్డికాలనీ, మహదేవనాయుడు కాలనీ, గురునగర్, ఆర్టీసీ బస్టాండ్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని పేర్కొన్నారు.

క్యాలెండరు ఆవిష్కరణ

చిత్తూరు కల్చరల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): రాయలసేన 2025వ సంవత్సరం క్యాలెండరును ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ శనివారం తన నివాసంలో ఆవిష్కరించారు. చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కఠారి అనురాధ, దొరబాబు, వీకే విశ్వనాథ్, తులసిరాం పాల్గొన్నారు.

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి: డీఆర్వో

చిత్తూరు సెంట్రల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని డీఆర్వో మోహన్‌కుమార్ సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలమేరకు శనివారం కలెక్టరేట్‌లోని మూడు బ్లాకుల్లో స్వచ్ఛ ఆంధ్ర- స్వచ్ఛ దివస్‌ను నిర్వహించారు. ప్రతినెలా మూడో శనివారం పరిసరాలను శుభ్రం చేయడంతోపాటు పచ్చదనం పరుచుకునేలా మొక్కలు నాటాలన్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రాంగణంలో మొక్కలు నాటారు. డ్వామా, డీఆర్‌డీఏ పీడీలు రవికుమార్, శ్రీదేవి, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ రాజ్యలక్ష్మి, కలెక్టరేట్ ఏవో కులశేఖర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ● డీఈవో కార్యాలయ ప్రాంగణంలోనూ ఎస్ఎస్ ఏపీసీ వెంకటరమణ ఆధ్వర్యంలో అధికారులు సిబ్బంది, పరిసరాలు శుభ్రం చేసి మొక్కలు నాటారు. డీఈవో, ఎస్ఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తూరు సిటీ: ఎక్సైజ్ రూరల్ కార్యాలయ ఆవరణలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సీఐ పురుషోత్తం ఆధ్వర్యంలో ఎక్సైజ్ సూపరింటెండెంట్, రూరల్ కార్యాలయ ఆవరణను సిబ్బంది శుభ్రం చేశారు.

చిత్తూరు అర్బన్: జిల్లా పోలీసు, ఏఆర్ కార్యాలయంతోపాటు అన్ని పోలీసుస్టేషన్లలో పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఎస్పీ రాజశేఖర్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

నగరి: మున్సిపల్ పరిధిలో స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. కమిషనర్ కృష్ణారెడ్డి, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ పురుషోత్తం, మేనేజర్ శేఖర్, డీఈ రవీంద్రరెడ్డి, ఏఈ, సిబ్బంది పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: తహసీల్దార్ కార్యాలయ పరిసరాలను శుభ్రం చేశారు. తహసీల్దార్ బాబూ రాజేంద్రప్రసాద్, డీటీ బాబు, ఆర్ఐ మధుసూదన్, సర్వేయర్ లావణ్య, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.


కలెక్టరేట్‌లో మొక్క నాటి నీరు పోస్తున్న డీఆర్వో మోహన్‌కుమార్

పెనుమూరు: గంగుపల్లె, శాతంబాకం సచివాలయ పరిధిలోని ఏపడబ్ల్యూలో పరిసరాలను శుభ్రం చేశారు. ఎంపీడీవో నీలకంఠేశ్వర్‌రెడ్డి, ఈవోపీఆర్డీ మహేశ్వర్‌రెడ్డి, కరుణాకర్, సెక్రటరీలు పాల్గొన్నారు.

విజయపురం: మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. తహసీల్దార్ కిరణ్, ఎంపీడీవో రాజేంద్ర, ఏవో రమణప్రకాష్, డీటీ అశోక్, సిబ్బంది పాల్గొన్నారు.

వెదురుకుప్పం: కార్వేటినగరం ఎమ్మార్సీ కార్యాలయం వద్ద మొక్కలు నాటారు. ఎంఈవోలు విజయకుమార్, మనోజ్‌కుమార్, సీనియర్ అసిస్టెంటు కృష్ణయ్య, ఉద్యోగులు పాల్గొన్నారు. ● ఎంపీడీవో కార్యాలయ ఆవరణం, పరిసరాలను శుభ్రం చేశారు. ఏవో విద్యావతి, ఇన్‌చార్జి ఈవోపీఆర్డీ నాగరత్నమ్మ, సీనియర్ అసిస్టెంటు కృష్ణయ్య పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలి


సమావేశంలో పాల్గొన్న అధికారులు

పూతలపట్టు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులకు ప్రజాప్రతినిధులు సహకరించాలని ఎంపీడీవో నాగరాజు కోరారు. ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీపీ కుమారి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది. తహసీల్దార్ గుర్రప్ప మాట్లాడుతూ.. రెవెన్యూపరంగా ఎటువంటి సమస్యలు ఉన్నా ప్రజాప్రతినిధులు తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. కొంతమంది అధికారులు సమావేశానికి డుమ్మా కొట్టడంతో ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. జడ్పీటీసీ దేవిక, ఎంపీపీ కుమారితో పాటు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

గైర్హాజరైన వైసీపీ ఎంపీటీసీలు

వైసీపీకి చెందిన ఎంపీటీసీలు తమకు 14నెలలుగా జీతాలు రావడం లేదనే నెపంతో సర్వసభ్య సమావేశానికి గైర్హాజరయ్యారు. మిగిలిన సభ్యులతో ఎంపీడీవో సమావేశాన్ని నిర్వహించారు.

న్యాయవాదులపై దాడులను అరికట్టాలి


నేతలను సన్మానిస్తున్న న్యాయవాదులు

చిత్తూరు లీగల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): న్యాయస్థానాల పరిసరప్రాంతాల్లో న్యాయవాదులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని చిత్తూరు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు కె.శంకర్ నాయుడు కోరారు. శనివారం న్యాయవాదుల సంఘం భవనంలో నూతన అధ్యక్షుడిగా ఆయన బాధ్యతలు స్వీకరించారు. ప్రధాన కార్యదర్శి సి.సురేష్ రెడ్డి మాట్లాడుతూ న్యాయవాదుల సంక్షేమానికి శక్తివంచన లేకుండా తనవంతు చేస్తానన్నారు. సీనియర్ న్యాయవాది జి.వసంత్ కుమార్‌ను న్యాయవాదుల సంఘం సలహాదారుడిగా, మహిళా న్యాయవాదుల ప్రెజెంటేటివ్‌గా రేణుకలనుఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా భూప్రసన్న, సహాయ కార్యదర్శిగా జి.ఎం.షఫీవుల్లా, కోశాధికారిగా ఆనంద్, క్రీడాకార్యదర్శిగా సి.సుబ్రహ్మణ్యం,సాంస్కృతిక కార్యదర్శిగా రాజా చంద్రయాదవ్, లైబ్రేరియన్‌గా రవిచంద్రన్, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లుగా చిన్నబ్బ, శరవణ, తులసీరామ్,రవికుమార్, అక్బర్ బాధ్యతలు స్వీకరించారు. న్యాయవాదుల సంఘం మాజీ అధ్యక్షుడు రాజేంద్ర రెడ్డి, మాజీ కార్యదర్శి అశోక్ ఆనంద్ యాదవ్, సీనియర్ న్యాయవాదులు ఆర్.చంద్రశేఖర్, వి.గోవిందరాజులు, తామరకన్ను తదితరులు పాల్గొన్నారు.

సంకటహర చతుర్థి పూజలు

చిత్తూరు కల్చరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): 75 దొడ్డిపల్లె షుగర్ ఫ్యాక్టరీ సమీపంలోని సంపద వినాయక ఆలయంలో శనివారం సంకటహర చతుర్థి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులకు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

30 లీటర్ల సారా స్వాధీనం: నలుగురి అరెస్టు


నిందితుల వివరాలు తెలియజేస్తున్న ఎక్సైజ్ అధికారులు

కుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కుప్పం మండలంలో శనివారం ఎక్సైజ్ సీఐ నాగరాజు ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. చిన్నవొబ్బ గ్రామానికి చెందిన రాజు, చలపతిల నుంచి 10 లీటర్లు, అదే గ్రామానికి చెందిన టి.జయమ్మ, సి.మురుగేష్‌ల వద్ద నుంచి మరో 10 లీటర్లు నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. నలుగురిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా రిమాండు విధించినట్లు ఎక్సైజ్ సీఐ నాగరాజు తెలిపారు. దాడుల్లో ఎక్సైజ్ ఎస్సై మోహన్ బాబు, చిత్తూరు ఎస్సై సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు.

పలమనేరు పోలీసు స్టేషన్‌కు వెంకటేగౌడ

పలమనేరు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పలమనేరు పోలీసులు ఎన్నికల అనంతరం నమోదు చేసిన కేసుకు సంబంధించి విచారణకు శనివారం పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ వచ్చారు. ఆయనతో పాటు వైసీపీ నాయకులు కృష్ణమూర్తి, ముజ్జు, మున్సిపల్ కౌన్సిలర్లు కూడా పోలీసు స్టేషన్‌కు చేరుకున్నారు.

టీడీపీ తీర్థం పుచ్చుకున్న వైసీపీ సానుభూతిపరులు

బంగారుపాళ్యం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): వైసీపీ నుంచి టీడీపీలోకి 20 కుటుంబాలు చేరాయి. ఎమ్మెల్యే మురళీమోహన్, మండల అధ్యక్షుడు ఎన్పీ జయప్రకాష్ ఆధ్వర్యంలో శనివారం వైసీపీ సానుభూతిపరులైన పాలమాకులపల్లెకు చెందిన కావలి చిట్టిబాబు, నవీన్‌కుమార్, తేజా సాయి, సరళ, మల్లి, రామలక్ష్మమ్మ, ప్రమీల, రేవతి, రామక్క, లక్ష్మి, ఆనంద, బాబు, ప్రకాష్, యుగంధర్, రఘు టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు.

కాణిపాకంలో దళిత సత్ర నిర్మాణానికి పోరాడదాం

దేవదాయ శాఖ విశ్రాంత ఏడీసీ కేశవులు

ఐరాల(కాణిపాకం), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కాణిపాకంలో దళిత సత్ర నిర్మాణానికి దళితులందరూ ఏకమై పోరాడదామని దేవదాయశాఖ విశ్రాంత ఏడీసీ జి.కేశవులు పిలుపునిచ్చారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. దళిత సత్రాన్ని గతంలో ఆలయ అభివృద్ధికి ఇచ్చామన్నారు. అప్పట్లో స్థలాన్ని కేటాయిస్తామని అధికారులు హామీ ఇచ్చారని చెప్పారు. ఏళ్లు గడుస్తున్నా స్థలం కేటాయించక పోవడంతో గత ఈవో గురుప్రసాద్‌కు వినతిపత్రమివ్వగా.. ఆయన ఉన్నతాధికారులకు ఫైల్ పంపినట్లు వివరించారు. ఆ ఫైల్‌ను అప్రూవల్ చేయాలని ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు అగరంపల్లె జడ్పీ హైస్కూల్ క్రీడామైదానంలో దళితులతో సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ప్రకటించారు.

డ్రైవర్లకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి: డీటీసీ


వైద్య శిబిరాన్ని ప్రారంభించిన నిరంజన్ రెడ్డి

చిత్తూరు సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): డ్రైవర్లు తరచూ ఆరోగ్యపరీక్షలు చేసుకోవాలని డీటీసీ నిరంజన్ రెడ్డి చెప్పారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాల్లో భాగంగా శనివారం మురుకంబట్టులో రవాణాశాఖ, చిత్తూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఆర్టీవో సునీల్ కుమార్, ఎంవీఐలు రాజేశ్వర్ రావ్, టీఎస్ మురళి, నరసింహులు, దీపిక డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్, లైఫ్ లైన్ హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి


రోజా (ఫైల్ ఫొటో)

గుడుపల్లె, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): కుటుంబ కలహాలతో ఓ వివాహిత అనుమానస్పద స్థితిలో మృతి చెందిన సంఘటన శనివారం గుడుపల్లె మండలంలో గుండ్లసాగరంలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. గుండ్లసాగరం గ్రామానికి చెందిన గోవిందప్ప కుమారుడు సురేంద్రబాబుకు (35)కు సోడిగానిపల్లె పంచాయతీ కొత్తూరు గ్రామానికి చెందిన శ్రీరాముల కుమార్తె రోజా(24)తో 3 సంవత్సరాల క్రితం వివాహమైంది. భర్తకు గుండ్లసాగరంలో ఓ మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకున్నట్లు భార్య రోజాకు తెలియడంతో వీరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ క్రమంలో శుక్రవారం రాత్రి భార్యభర్తలిద్దరూ గొడవపడ్డారు. శనివారం ఉదయం రోజా ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకొన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. డీఎస్పీ పార్థసారధి, రూరల్ సీఐ మల్లేష్ యాదవ్, ఎస్ఐ శ్రీనివాసులు చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి వివరాలను సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సారా విక్రేత అరెస్ట్

పుంగనూరు రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): నాటు సారా విక్రేతను శనివారం అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సీఐ సురేశ్‌రెడ్డి తెలిపారు. పత్రపల్లెతాండాకు చెందిన రమణనాయక్(37) సారా విక్రయిస్తున్నట్లు సమాచారం మేరకు అతడిని అదుపులోకి తీసుకొని 50 లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు.

వరసిద్ధుడి భక్తులకు బాదం పాలు, బిస్కెట్లు


క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

ఐరాల(కాణిపాకం), జనవరి 18 (ఆంధ్రజ్యోతి): స్వయంభు కాణిపాక వరసిద్ధి వినాయక స్వామిని శనివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. భక్తులకు బాదం పాలు, బిస్కెట్లను ఈవో పెంచలకిషోర్, ఏఈవో రవీంద్రబాబు అందించారు. క్యూలైన్లు నిండిపోవడంతో భక్తుల మధ్య తోపులాటలు జరగకుండా అధికారులు చర్యలు చేపట్టారు.

ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి: ఈవో

వరసిద్ధుడి ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ఆధ్యాత్మికత ఉట్టిపడుతుందని ఈవో పెంచల కిషోర్ అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిబ్బందితో కలసి బస్టాండు వద్ద చెత్తను శుభ్రం చేశారు. శానిటేషన్ ఏఈవో ధనుంజయ, శానిటరీ ఇన్‌స్పెక్టర్ తిరుమలగిరి తదితరులు పాల్గొన్నారు.

స్వామిని దర్శించుకున్న కర్ణాటక న్యాయమూర్తి


న్యాయమూర్తి ఉమకు జ్ఞాపికను అందిస్తున్న సూపరింటెండెంట్ కోదండపాణి

కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎంజీ.ఉమ శనివారం దర్శించుకున్నారు. సూపరింటెండెంట్ కోదండపాణి ఆలయ మర్యాదలతో ఆహ్వానించి స్వామి దర్శన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేష్‌కుమార్, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలాజీనాయుడు, కాణిపాకం ఎస్ఐ ధరిణీధర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వాహనాల పంపిణీ


ఎలక్ట్రికల్ ఆటోను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): న్యూట్రిన్ ఫ్యాక్టరీలో ఈనెల 15వ తేదీన ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా పలువురికి ఉచితంగా సైకిళ్లు, ఎలక్ట్రికల్ ద్విచక్రవాహనాలు, ఆటోలు, తోపుడు బండ్లు, పానీపూరీ బండ్లు, టీ స్టాల్ పంపిణీకి ఏర్పాట్లు చేశారు. ఆ రోజు రద్దీ ఎక్కువగా ఉండటంతో శనివారం వీటిని ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నేతలు సురేంద్రకుమార్, కోదండయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

13మందికి జరిమానా

చిత్తూరు అర్బన్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): ఎస్పీ మణికంఠ ఆదేశాలతో ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం నగరంలోని వివిధ ప్రాంతాల్లో వాహనాల తనిఖీ చేపట్టారు. 13 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడ్డారు. వీరిని శనివారం కోర్టులో జడ్జి ఉమాదేవి ముందు హాజరుపరగా ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున జరిమానా విధించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సీఐ నిత్యబాబు మాట్లాడుతూ.. రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.

పానాటూరు రోడ్డుకు నేడు భూమి పూజ

గుడిపాల, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చిత్తూరు - వేలూరు జాతీయ రహదారిలోని పానాటూరు రోడ్డుకు కలెక్టర్ సుమిత్‌కుమార్ చేతుల మీదుగా ఆదివారం భూమిపూజ చేయనున్నట్లు ఎమ్మెల్యే జగన్మోహన్ తెలిపారు. కొన్నేళ్లుగా ఈ రోడ్డులో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడేవారన్నారు. సుమారు రూ.ఐదు కోట్లతో ఈ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, అధికారులు పాల్గొనాలని కోరారు.

అందరూ అక్షరాస్యులు కావాలి


వెదురుకుప్పంలో పుస్తకాలను ఆవిష్కరిస్తున్న నాగేశ్వర్‌రెడ్డి

వెదురుకుప్పం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అందరూ అక్షరాస్యులయ్యేలా విద్యా వలంటీర్లు కీలక పాత్ర పోషించాలని అండర్ స్టాండింగ్ లైఫ్‌లాంగ్ లెర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ(ఉల్లాస్) డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. వెలుగు కార్యాలయంలో ఉల్లాస్‌పై విద్యా వలంటీర్లకు శిక్షణ కార్యక్రమం జరిగింది. ఏపీఎం పరశురాంరెడ్డి, సీసీలు దేవపుత్ర, మాధవరెడ్డి పాల్గొన్నారు.

గుడిపాల: మండల సమాఖ్యలో ఉల్లాస్‌పై శిక్షణ తరగతులు నిర్వహించారు. డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో శివరాజు, సూపర్‌వైజర్ కందేశ్వర్ రావు, ఏపీఎం సుధారాణి, సీసీలు లోకనాధ రెడ్డి, సహదేవ తదితరులు పాల్గొన్నారు.

వందశాతం ఇంటి పన్నులు వసూలు చేయాలి: డీపీవో

పాలసముద్రం, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): అన్ని పంచాయతీల్లో ఇంటి పన్నులను వందశాతం వసూలు చేయాలని డీపీవో సుధాకర రావు ఆదేశించారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఎంపీడీవో, ఈవోపీఆర్డీతో సమావేశమయ్యారు. చేపల పెంపకం నిమిత్తం అన్ని చెరువులకు వేలం పాట నిర్వహించాలన్నారు. ఎంపీడీవో కృష్ణమహేష్‌రెడ్డి, ఈవోపీఆర్డీ రమేష్, గ్రామ కార్యదర్శులు హాజరయ్యారు.

మాతా శిశు సంరక్షణపై దృష్టి పెట్టండి: డీఎంహెచ్‌వో

చిత్తూరు రూరల్, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): మాతాశిశు సంరక్షణ కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని సిబ్బందిని డీఎంహెచ్‌వో సుధారాణి ఆదేశించారు. శనివారం తన కార్యాలయంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆశాలతో సమావేశం నిర్వహించారు.

పెండింగ్ ఆర్థిక బకాయిలు చెల్లించాలి: యూటీఎఫ్

చిత్తూరు సెంట్రల్, జనవరి 18(ఆంధ్రజ్యోతి): పెండింగ్‌లోని ఆర్థిక బకాయిలు చెల్లించాలని యూటీఎఫ్ డిమాండ్ చేసింది. శనివారం ఆ సంఘం జిల్లా కార్యాలయంలో కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి సోమశేఖర్ నాయుడు, మణిగండన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి రమణ మాట్లాడుతూ ఉద్యోగులకు చాలా కాలంగా ఉన్న పెండింగ్‌లోని ఆర్థిక బకాయిలు చెల్లించి, పీఆర్సీ కమిటీని నియమించాలని కోరారు. కార్యవర్గ సభ్యులు రహనాబేగం, రెడ్డప్ప, దీనావతి, బాషా, ఈశ్వర్, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా శనివారం వాడవాడలా ఆయన చిత్రపటాలకు, విగ్రహాలకు టీడీపీ శ్రేణులు పూలమాలలు వేసి, ఘన నివాళి అర్పించాయి. పలుచోట్ల పేదలకు అన్నదానం చేశారు.

పూతలపట్టు, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): పాలకూరులోని ఎన్టీఆర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, టీడీపీ మండల అధ్యక్షుడు దొరబాబు చౌదరి, మాజీ అధ్యక్షుడు ప్రతాపనేని చంద్రమౌళి, నాయకులు బాబురావు, గుంటూరు మురళి, పంకజాక్షి, విజయలక్ష్మి, గురుస్వామి, రాజశేఖర్ నాయుడు, నేతాజి, జయప్రకాష్, రెడ్డెప్ప నాయుడు, ఏకాంబరం, హిమగిరి నాయుడు, మంజు, కార్తికేయ చౌదరి, నరసింహులు, బాబు తదితరులు పాల్గొన్నారు.

బంగారుపాళ్యం: మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మురళీమోహన్, టీడీపీ మండల అధ్యక్షుడు ఎన్పీ జయప్రకాష్‌లు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. శేషాపురం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి కూడా పూలమాలలు వేశారు. నాయకులు జయచంద్రనాయుడు, కోకా ప్రకాష్ నాయుడు, మహేంద్ర, కమలనాథ రెడ్డి, జనార్దన్ గౌడ్, లోకనాథనాయుడు, రమేష్, రవీంద్రనాయుడు, సుదర్శన్‌నాయుడు, రాజేంద్ర నాయుడు, రాధిక, దేవయాని, ఆరీఫ్‌బాషా, జాకీ హుస్సేన్, రవి, హరిప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.


శేషాపురం వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి, నివాళి అర్పించిన ఎమ్మెల్యే మురళీమోహన్, టీడీపీ నాయకులు

ఐరాల(కాణిపాకం): అగరంపల్లె, పొలకల సంతగేటు వద్ద ఎన్టీఆర్ చిత్రపటాలకు ఎమ్మెల్యే మురళీమోహన్, టీడీపీ మండల అధ్యక్షుడు గిరిధర్‌బాబు పుష్పాంజలి సమర్పించారు. నాయకులు మణినాయుడు, మధుసూదన్‌రావు, ఎంఎన్.చౌదరి, కొల్లారమేష్, దేవాజీ, రుష్యేంద్రనాయుడు, ధనంజయనాయుడు, లత తదితరులు పాల్గొన్నారు.

యాదమరి: మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో ఎన్టీఆర్ చిత్రపటానికి ఎమ్మెల్యే మురళీమోహన్ పూలమాల వేసి, నివాళి అర్పించారు. టీడీపీ మండల కన్వీనర్ మొరార్జీ యాదవ్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్ రటీ, జనసేన కుమార్, నాయకులు హేమగిరి, అమర్‌నాథ్ నాయుడు, చిత్ర, గోపి గౌడ్, గుణశేఖర్, సతీష్ నాయుడు, వేణు నాయుడు, లక్ష్మీపతి, రాజమాణిక్యం, బెల్లంకొండ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పాలసముద్రం: బలిజకండ్రిగలో ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వ విప్ డాక్టర్ వీఎం థామస్ పుష్పాంజలి సమర్పించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు వాసునాయుడు, శేఖర్‌రాజు, అరుల్‌నాధన్, మాధవరాజు, రవినాయుడు, జె.విజయకుమార్, తదితరులు పాల్గొన్నారు.

నగరి: మున్సిపాలిటీ, మండల పరిధిలో ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు రమేష్‌బాబు, దేశమ్మగుడి మాజీ ఛైర్మన్ కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శివకుమార్‌రెడ్డి, సీనియర్ నాయకులు గుణశేఖర్, జ్యోతినాయుడు, టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి బాలాజి, పట్టణ కార్యదర్శి శ్రీనివాసన్, తెలుగు మహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి మీరా, సురేష్‌నాయుడు, సలీమ్, పరంధామనాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు శ్రీధర్, అశోక్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి అల్లిముత్తు, శ్రీనివాసులు, నాగరత్న తదితరులు పాల్గొన్నారు.

వెదురుకుప్పం: పచ్చికాపల్లంలో జరిగిన కార్యక్రమంలో పేదలకు అన్నదానం చేశారు. టీడీపీ సాంస్కృతిక విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేసనూరు మునిచంద్రారెడ్డి, క్లస్టర్ ఇన్‌చార్జి కోనేరు చెంగల్రాయరెడ్డి, నాయకులు బోడిరెడ్డి వెంకటరమణారెడ్డి, ఎం.రాజశేఖర్‌వర్మ, బి.జయరామిరెడ్డి, ధర్మారెడ్డి, గురవయ్య, గురుమూర్తి యాదవ్, పన్నీరు, ఆనందరెడ్డి, మారేపల్లి మురళి, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.


పచ్చికాపల్లంలో అన్నదానం చేస్తున్న మునిచంద్రారెడ్డి, టీడీపీ నాయకులు

ఎంపీ కార్యాలయంలో..



చిత్తూరు సిటీ, జనవరి 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా టీడీపీ కార్యాలయం, డీసీసీబీ, జడ్పీ కార్యాలయాల్లోని ఎన్టీఆర్ విగ్రహాలకు టీడీపీ నాయకులు పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్, మాజీ ఎమ్మెల్సీ దొరబాబు, చిత్తూరు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు సీఆర్ రాజన్, చుడా ఛైర్‌పర్సన్ కటారి హేమలత, మేయర్ అముద, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, నేతలు సురేంద్రకుమార్, కోదండయాదవ్, వెంకటేష్ యాదవ్, త్యాగరాజన్, మోహన్‌రాజ్, మేషాక్, శంకర్, బాబురెడ్డి, అట్లూరి శ్రీనివాసులు, గోపాల్, రాణి, వరలక్ష్మి తదతరులు పాల్గొన్నారు. ● లక్ష్మీనగర్ కాలనీలోని ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్ పూలమాలవేసి, నివాళి అర్పించారు. చిత్తూరు పార్లమెంటు టీడీపీ ఉపాధ్యక్షుడు కాజూరు శ్రీనివాస్, నేతలు గల్లా రమేష్, గాంధీ, మహేష్ తదితరులు పాల్గొన్నారు.